ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888


పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -313 | పేజీలు - 8 వెల - 03/- | శనివారం 28 ఫిబ్రవరి 2026

# అగ్రిటెక్ ద్వారా వ్యవసాయాభివృద్ధి

**సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహం**



**డిమాండ్ ఉన్న పంటలపై రైతులకు అవగాహన**

**ఉద్యానపంటలతో రాయలసీమకు ఆదాయాభివృద్ధి**

**గత ఐదేళ్ల వైకాపా పాలనలో వ్యవసాయరంగం నష్టం**

**వ్యవసాయ బడ్జెట్‌పై చర్చలో సిఎం చంద్రబాబు**

అమరావతి,**ఫిబ్రవరి 27, (రిపబ్లిక్ న్యూస్):** జగన్ హయాంలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవర ఆరోపణలు చేశారు. వ్యవసాయంలో జాతీయ జీడీపీలో ఏపీకి పదిశాతం వాటా ఉందని ప్రస్తావించారు. శుక్రవారం వ్యవసాయ రంగం బడ్జెట్‌పై అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడారు. పంచసూత్రాలు, అగ్రిటెక్ ద్వారా వ్యవసాయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని తెలిపారు. డిమాండ్ ఉన్న పంటలను పండించేలా రైతులకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. ఉద్యాన పంటల్లో రాయలసీమను ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాయలసీమలో ఉద్యానపంటల దిగుబడుల్ని నాలుగు వందల మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి వెయ్యి మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచుతామన్నారు.

మిగతా 2లో.

## లిక్కర్ పాలసీ కేసులో ఆధారాల్లేవ్

**కేజ్రీవాల్, సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా 23 మందికి క్లీన్‌చిట్**

**విచారణాధికారిపై శాఖాపరమైన విచారణకు సీబీఐ ప్రత్యేక కోర్టు ఆదేశం**

**ఢిల్లీ హైకోర్టులో అప్పీలు చేస్తామన్న సీబీఐ**





న్యూఢిల్లీ : ఫిబ్రవరి 27, (రిపబ్లిక్ న్యూస్): లిక్కర్ పాలసీ కుంభకోణానికి సంబంధించిన అవినీతి కేసులో ఎలాంటి ఆధారాలు లేవని సీబీఐ ప్రత్యేక కోర్టు తీర్పు చెప్పింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, అమ్‌ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్, ఆప్ నేత మనీశ్ సిసోడియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ఆమె ఆడిటర్ బుచ్చిబాబు సహా 23 మందిని నిర్దోషులుగా ప్రకటించింది. కేసు విచారణలో సీబీఐ వ్యవహరించిన తీరును రౌస్ అవెన్యూ కోర్టు(సీబీఐ ప్రత్యేక కోర్టు)ల ప్రత్యేక న్యాయమూర్తి

మిగతా 2లో.

## ఏపీ సీఎస్‌గా సాయిప్రసాద్.. నేడు బాధ్యతలు



**నేటితో ముగుస్తున్న విజయానంద్ పదవీ కాలం**

**కొత్త సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించనున్న సాయిప్రసాద్**

**సాయిప్రసాద్ 1991 బ్యాచ్ ఐఏఎస్ అధికారి**

అమరావతి,**ఫిబ్రవరి 27, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి జి. సాయిప్రసాద్ బాధ్యతలు చేపట్టబోతున్నారు. ప్రస్తుత చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ పదవీ కాలం రేపటితో (ఫిబ్రవరి 28) ముగియనుంది. ఈ నేపథ్యంలో, విజయానంద్ స్థానంలో సాయిప్రసాద్ ను నియమిస్తూ ప్రభుత్వం ఇప్పటికే అధికారికంగా

మిగతా 2లో.

## వర్సిటీల్లో 'మ్యాన్‌పవర్ ఆడిట్'..

**30 రోజుల్లో అక్రమ నియామకాలపై వేటు: మంత్రి లోకేశ్**

**గత ప్రభుత్వంలో వర్సిటీలను వైసీపీ కార్యాలయాలుగా మార్చేశారని మంత్రి ఆరోపణ**

**రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో మ్యాన్‌పవర్ ఆడిట్‌కు ప్రభుత్వం ఆదేశం**

**30 రోజుల్లో ఆడిట్ పూర్తిచేసి అక్రమ నియామకాలపై చర్యలు తీసుకుంటామని వెల్లడి**




2లో.

## రచ్చకెక్కిన విజయ్ వ్యక్తిగత జీవితం

**భర్తతో మానసికంగా ఐదేళ్లుగా దూరంగా ఉన్నట్లు సంగీత వెల్లడి**

**చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టులో విడాకులకు దరఖాస్తు**

**రాజకీయంగా దెబ్బేనంటున్న పరిశీలకులు**



2లో.

## ఏపీలో పాలు, నీళ్లు కూడా ప్రాణాంకతమే: జగన్



**చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వరుస మరణాలని జగన్ ఆరోపణ**

**శ్రీకాకుళం, రాజమండ్రి ఘటనలతో డజనుకు పైగా మృతి చెందారని వెల్లడి**

**ప్రభుత్వం వెంటనే మేల్కొని చర్యలు చేపట్టాలని డిమాండ్**

అమరావతి,**ఫిబ్రవరి 27, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజారోగ్య వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని, చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా తాగే నీరు, పాలు కూడా ప్రజల పాలిట ప్రాణాంతకంగా మారాయని వైసీపీ

మిగతా 2లో.

## ప్రజాస్వామ్య మార్గంలోనే సేవలందించగలం

**లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలతో సీఎం రేవంత్‌రెడ్డి**

**ముఖ్యమంత్రితో భేటీ అయిన మావోయిస్టు నేతలు**



హైదరాబాద్,**ఫిబ్రవరి 27, (రిపబ్లిక్ న్యూస్):** హింసాయుత మార్గంలో ఏమీ సాధించలేమనీ, ప్రజాస్వామ్య మార్గంలోనే శాంతియుతంగా ప్రజలకు సేవలందించడానికి వీలవుతుందనీ, ఆ మార్గాన్ని మావోయిస్టులు ఎంచుకున్నందుకు అభినందనీయమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సచివాలయంలో ఇటీవల లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు పిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, మరో కేంద్ర కమిటీ సభ్యులు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, మావోయిస్టు రాష్ట్ర మాజీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్, రాష్ట్ర కమిటీ సభ్యులు నూనె నర్సింహారెడ్డి అలియాస్ గంగన్న, కేంద్ర కమిటీ సభ్యులు పుల్లూరి ప్రసాదరావు, మరో కేంద్రకమిటీ సభ్యురాలు సుజాతలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారితో సీఎం పలు అంశాలపై చర్చించారు. ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు,

మిగతా 2లో.

## ఏపీ హైకోర్టుకు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తి..

**జస్టిస్ లీసా గిల్ నియామకానికి కొలీజియం గ్రీన్ సిగ్నల్!**

**కేంద్రానికి జస్టిస్ లీసా గిల్ పేరును సిఫారసు చేసిన సుప్రీంకోర్టు కొలీజియం**

**ప్రస్తుతం పంజాబ్ - హర్యానా హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ లీసా**

**మద్రాస్ హైకోర్టు సీజేగా జస్టిస్ సుశ్రుత్ అరవింద్ పేరు సిఫారసు**

అమరావతి,**ఫిబ్రవరి 27, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం (హైకోర్టు) సరికొత్త చరిత్రకు సిద్ధమవుతోంది. ఏపీ హైకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా (సీజే) జస్టిస్ లీసా గిల్‌ను నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి కీలక సిఫారసు చేసింది. ప్రస్తుతం ఆమె పంజాబ్ – హర్యానా హైకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు

మిగతా 2లో.



# అగ్రిటెక్ ద్వారా వ్యవసాయాభివృద్ధి

**మొదటిపేజీ తరువాయి**

ఐదేళ్ల వైకాపా పాలనలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంచసూత్రాల ద్వారా వ్యవసాయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నామని, కృత్రిమమేధ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. రైతు ఆత్మహత్యలు జరగకుండా.. చర్యలు చేపట్టామని ప్రకటించారు. ప్రకృతి సేద్యం వైపు 40 లక్షల మందిని మళ్లించాలనేది మా లక్ష్యం. ప్రస్తుతం ఉద్యాన పంటల కేంద్రంగా రాయలసీమ ఉంది. రాయలసీమలోని 20 లక్షల హెక్టార్ల ఉద్యానపంటల్ని 40లక్షల హెక్టార్లకు పెంచుతాం. దిగుబడులను వెయ్యి మిలియన్ టన్నులకు పెంచుతాం. రూ.30వేల కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టు ప్రారంభిస్తాం. మౌలిక వసతులకు రూ.70వేల కోట్లు ఖర్చు చేస్తాం. రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్ అభివృద్ధి చేస్తాం. భూగర్భ జలాలు పెంచి నీటి నిర్వహణ సమర్థంగా చేపట్టాలి. రైతులు కూడా ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవాలి. అందరికీ ఇళ్లు ఇవ్వాలనేదే ప్రభుత్వ ఆలోచన. ఈ ఏడాది ఉగాదికి ముందే 3 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయిస్తాం. ఈ ఏడాది చివరినాటికి 10.6 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయిస్తాం అన్నారు. వైకాపా హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోంది. హౌసింగ్‌లో అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవు. ఇళ్ల నిర్మాణాలకు కేంద్రం కూడా నిధులు ఇస్తోంది. ఇళ్ల లబ్దిదారుల ఎంపికకు వివరాలు సేకరించాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఇళ్ల నిర్మాణానికి అదనపు ఆర్థిక సాయం చేస్తాం. ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు భద్రత, భరోసా కల్పిస్తాం. 2019కి ముందు కట్టిన ఇళ్లను గత ప్రభుత్వం కక్షగట్టి ఆపేసింది. గత ప్రభుత్వం ఆపేసిన ఇళ్లనూ త్వరలోనే పూర్తి చేసి ఇస్తాం. 2029లోగా అందరికీ ఇంటి స్థలాలూ, ఇళ్లు ఇస్తామని హామీ ఇస్తున్నా' అని చంద్రబాబు అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించటం ద్వారా పంటలకు మంచి ధర లభిస్తుందని సీఎం చంద్రబాబు వివరించారు. ప్రతి ఏడాది రూ.13,722కోట్లను వ్యవసాయంలో ఉచిత విద్యుత్‌కు ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. భూసారం పెంచేందుకు సూక్ష్మ పోషకాలను రైతన్నలకు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. వైసీపీ హయాంలో అన్నదాత సుఖీభవం కింద రూ.7వేలు ఇస్తే... కూటమి ప్రభుత్వంలో రూ.14వేలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. రైతు భరోసా పేరు చెప్పి జగన్ హయాంలో ప్రభుత్వం నుంచి వచ్చే మిగతా ప్రోత్సాహకాలూ కూడా ఆపివేసిందని ఆగ్రహించారు. ధాన్యం కొనుగోళ్లకు రూ.10వేల కోట్లకు పైగా అన్నదాతలకు ఇచ్చామని చెప్పుకొచ్చారు. రూ.1,670 కోట్ల ధాన్యం బకాయిలు తాము చెల్లించామని స్పష్టం చేశారు. రైతన్నలు ఆత్మహత్యలు చేసుకోకుండా చర్యలు చేపట్టామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అన్నదాతల ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకుని సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. కృత్రిమ మేథ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని వివరించారు. కృత్రిమ మేథ అందించే వ్యవసాయ శాస్త్రవేత్తలను రైతుల కోసం నియమిస్తామని తెలిపారు. 8వేలకు పైగా గ్రామాల్లో 15లక్షల మంది రైతన్నలు ప్రకృతి సేద్యం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. 40లక్షల మంది అన్నదాతలను ప్రకృతి సేద్యం వైపు మళ్లించాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. రాయలసీమ ఉద్యాన పంటలకు కేంద్రంగా ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రస్తుతం ఉన్న 20లక్షల హెక్టార్లనూ.. 40లక్షల హెక్టార్లకు పెంచుతామని వివరించారు. ఉద్యాన పంటల దిగుబడులను 400మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి 1000 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచుతామని తెలిపారు. రూ.30వేల కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టు ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. మౌలిక వసతుల కోసం రూ.70వేల కోట్లు ఖర్చు చేస్తామని, లక్ష కోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్ అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ప్రజాస్వామ్య మార్గంలోనే సేవలందించగలం

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు, రాష్ట్ర డీజీపీ బత్తుల శివధర్‌రెడ్డి, ఇంటలిజెన్స్ చీఫ్ విజరుకుమార్, ఎస్ఐబీ ఐజీ బీ సుమతి ఈ సమావేశంలో పాల్గొన్నారు. మావోయిస్టు మాజీ అగ్రనేతలను ఆప్యాయంగా పలుకరించిన ముఖ్యమంత్రి వారు ప్రజాస్వామ్యయుతంగా తమ భవిష్యత్ జీవితాన్ని గడపడానికి అజ్ఞాతం వీడి రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇదే దారిలో మిగితా వారు కూడా వెలుపలికి రావాలని విజ్ఞప్తి చేశారు. మారుతున్న కాలానికి అనుగుణం గా మావోయిస్టులు తమ పంథాను మార్చుకుని ప్రజాస్వామ్య మార్గంలో ప్రజలకు సేవ చేసుకోవడా నికి అనేక మార్గాలున్నాయని సూచించారు. ముఖ్యంగా మావోయిస్టుల పునరావాసం కోసం, వారు సభ్య సమాజంలో గౌరవప్రదంగా నూతన జీవితాన్ని గడపడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని గుర్తుచేశారు. పొరుగు రాష్ట్రాల్లో అమలవుతున్న మావోయిస్టు పునరావాస పథకాలను పరిశీలించి మరింతగా ఈ సహాయాన్ని పెంచడానికి కూడా తాము ఆలోచన చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా స్నేహపూరిత వాతావరణంలో సాగిన ఈ సమావేశంలో ఒక్కో మావోయిస్టు నాయకునితో ముఖ్యమంత్రి ముఖాముఖిగా మాట్లాడుతూ పలు అంశాలపై చర్చించారు. లొంగిపోయిన మావోయిస్టులు తమకు ఒక్కొక్కరికి ఐదెకరాల భూమిని కేటాయించాలని కోరగాడ అది సాధ్యం కాదని సీఎం తోసిపుచ్చారు. అలాంటప్పుడు ఒక్కొక్కరికి కోటి రూపాయల రివార్డును ఇవ్వాలని అడగ్గాడడ పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. జైళ్లలో మగ్గుతున్నమావోయిస్టులను కలిసేందుకు తమకు అనుమతివ్వాలని కోరగాడ. దాందేముంది, తప్పకుండా అవకాశం కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్‌రెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మావోయిస్టు పునరావాస పథకాలకు ఆకర్షితులై ఇప్పటి వరకు 598 మంది మావోయిస్టులు లొంగుబాటులో నడిచారని వివరించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపునకు స్పందించి ప్రస్తుతం నలుగురు అగ్రనేతలు జనజీవన స్రవంతిలో కలవడానికి వెలుపలికి వచ్చారని తెలిపారు

# లిక్కర్ పాలసీ కేసులో ఆధారాల్లేవ్

**మొదటిపేజీ తరువాయి**

జితేంద్రసింగ్ తన 598 పేజీల తీర్పులో తీవ్రంగా తప్పుపట్టారు. విచారణలో చోటుచేసుకున్న అనేక లోపాలను ఆయన తన తీర్పులో ప్రత్యేకంగా ఎత్తిచూపారు. అయితే ఈ తీర్పుపై ఢిల్లీ హైకోర్టు లో అప్పీలు చేయాలని సీబీఐ నిర్ణయించింది.

**ఆధారాల్లేవ్..**

ఈ కేసులో 18వ నిందితుడిగా చూపిన అప్పటి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ముడుపులు స్వీకరించారని చెప్పడానికి ప్రాసిక్యూ షన్ ఎలాంటి ఆధారాలు చూపలేకపోయిందని కోర్టు తెలిపింది. సహ నిందితులు, సాక్షులు ఇచ్చిన స్టేట్‌మెంట్ల ఆధారంగా కేజ్రీవాల్‌పై ఆరోపణలు మోపారని, అయితే ఆయన నేరపూరిత కుట్రకు పాల్పడ్డారని నిరూపించడానికి అవసరమైన ఆధారాలు సమర్పించలేకపోయారని చెప్పింది. మోసం, వంచన ద్వారా అక్రమంగా లాభాన్ని పొందాలని అనుకున్నారని, క్విడ్‌ప్రోకోకు పాల్పడ్డారని నిరూపించడానికి ఎలాంటి ఆధారా లు చూపకుండా, కేవలం విధాన నిర్ణయాలకు అనుమతి ఇచ్చారన్న కారణంతో అభియోగం మోపలేరని స్పష్టం చేసింది. సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీటును పరిగణనలోకి తీసుకునేందుకు న్యాయమూర్తి నిరాకరించారు.




**పీఎంఎల్ఏ అమలు తీరుపై ఆందోళన**

మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) అమలు జరుగుతున్న తీరుపై రౌస్ అవెన్యూ కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. హడావిడిగా దర్యాప్తు చేయడం, అరెస్టులకు పూనుకోవడం రాజ్యాంగ హక్కులకు విరుద్ధమని తెలిపింది. నేరాన్ని ప్రాథమికంగా నిరూపించక ముందే పీఎంఎల్ఏ కింద అరెస్టులు చేసి, సుదీర్ఘకాలం జైలులో ఉంచడం తగదని న్యాయస్థానం చురకలు అంటించింది. ప్రాథమికంగా నేరం ఏదీ లేకుంటే మనీ లాండరింగ్ కేసు నిలవదని గతంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేసింది. వ్యక్తిగత స్వేచ్ఛకు రాజ్యాంగం హామీ ఇచ్చిందంటూ న్యాయం అనేది కేవలం ఊహాగానాల ఆధారంగా నిర్ణయం తీసు కోరాదనీ, సాక్ష్యాలు అవసరమవుతాయని తెలిపింది.

**ఆయనపై విచారణ జరపండి**

విచారణ తీరుతెన్నులపై రౌస్ అవెన్యూ కోర్టు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ విచారణాధికారిపై శాఖాపరమైన దర్యాప్తు జరపాలని ఆదేశించింది. నిందితులపై సరైన ఆధారాలు లేకుండా కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు విచారణ మొత్తం లోపభూయిష్టంగానే జరిగిందని వేలెత్తి చూపింది. కుట్ర జరిగిందని చెప్పడానికి సీబీఐ ఎలాంటి ఆధారాలు చూపలేకపోయిందని, కేవలం ఉహాగానాల పైనే అభియోగాలు మోపిందని మండి పడింది. ఎక్సైజ్ విధానంపై ముగ్గురు న్యాయ నిపుణులు వెలిబుచ్చిన అభిప్రాయాలు తమ కేసుకు మద్దతు ఇస్తున్నాయని గతంలో సీబీఐ చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ దానిపై స్పష్టత ఇవ్వాలని ఆదేశించింది. తీర్పును స్వాగతించిన అమ్‌ఆద్మీ పార్టీడఅది ప్రాసిక్యూషన్ వాదనకు ఎదురు దెబ్బ అని అభివర్ణించింది. ప్రాసిక్యూషన్ వాదనలను కోర్టు సమర్థవంతంగా తిప్పికొట్టిందని తెలిపింది.

# వర్సిటీల్లో 'మ్యాన్‌పవర్ ఆడిట్'..

**అమరావతి,అమరావతి,ఫిబ్రవరి 27, (రిపబ్లిక్ న్యూస్):** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని (ఏయూ) పూర్తిగా పార్టీ కార్యాలయంగా మార్చేశారని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో గత ఐదేళ్లలో జరిగిన అక్రమ నియామకాలపై ప్రత్యేకంగా 'మ్యాన్‌పవర్ ఆడిట్' నిర్వహిస్తామని, 30 రోజుల్లో నివేదిక తెప్పించుకుని అనర్హులపై వేటు వేస్తామని ఆయన స్పష్టం చేశారు.

ఇవాళ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో విశాఖపట్నం ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్.. ఏయూలో గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, కాంట్రాక్ట్, రోజువారీ వేతన సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ.. గత ప్రభుత్వంలో వర్సిటీల్లో వైసీపీ కార్యకర్తలను విచ్చలవిడిగా నియమించుకున్నారని,



ఈ అక్రమాలపైనే మ్యాన్‌పవర్ ఆడిట్ చేపడుతున్నామని తెలిపారు. ఈ ఆడిట్ పూర్తయ్యాక, ఆర్థిక శాఖతో చర్చించి ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌పై తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు.

అదేవిధంగా, ఏయూ మాజీ వీసీ ప్రసాదరెడ్డి అవకతవకలపై విజిలెన్స్ విచారణ జరుగుతోందని, మరో 45 రోజుల్లో ఆ నివేదిక ప్రభుత్వానికి అందుతుందని మంత్రి వెల్లడించారు. ఆ రిపోర్టు ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్లే ఏయూ కీర్తి ప్రతిష్ఠలు మసకబారాయని లోకేశ్ విమర్శించారు. 2019లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో 29వ స్థానంలో ఉన్న ఏయూ, 2023 నాటికి 76వ ర్యాంకుకు పడిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటికే 41వ ర్యాంకుకు మెరుగుపడిందని, త్వరలోనే వర్సిటీని టాప్-10లోకి తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

ఆంధ్రా యూనివర్సిటీ వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సభ్యులు కోరగా, దానిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. రేపటి విశాఖ పర్యటనలో వీసీతో సమావేశమై శతాబ్ది ఉత్సవాల నిర్వహణపై సమీక్షిస్తానని, సభ్యుల సలహాలు కూడా తీసుకుని వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు.

# ఏపీలో పాలు, నీళ్లు కూడా ప్రాణాంతకమే: జగన్

**మొదటిపేజీ తరువాయి**

అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వరుసగా చోటుచేసుకుంటున్న డయేరియా, కల్తీ పాల మరణాలు ప్రభుత్వ వైఫల్యానికి నిలువుటద్దమని ఆయన విమర్శించారు. పరిపాలనపై పట్టుకోల్పోయిన పాలకులు, ప్రతిపక్షంపై బురద చల్లడం, కక్ష సాధింపులపైనే దృష్టి పెట్టారని, ప్రజల ప్రాణాలను గాలికొదిలేశారని జగన్ ఆరోపించారు. గత వారంలోనే శ్రీకాకుళంలో కలుషిత నీటి కారణంగా డయేరియా ప్రబలి ఐదుగురు మరణించగా, 200 మందికి పైగా ఆసుపత్రి పాలయ్యారని జగన్ గుర్తుచేశారు. అదే వారంలో రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఏడుగురు ప్రాణాలు కోల్పోగా, మరో ఎనిమిది మంది వెంటిలేటర్లపై ప్రాణాలతో పోరాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోషణ ఇవ్వాల్సిన పాలు, దాహం తీర్చాల్సిన నీళ్లు ప్రాణాలు తీస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు.

టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన గత 14 నెలల్లో రాష్ట్రంలోని హాస్టళ్లు, విద్యాసంస్థల్లో సుమారు 25 ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగాయని, వీటి వల్ల 15 జిల్లాల్లో 900 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని జగన్ వివరించారు. కురుపాం గిరిజన బాలికల పాఠశాలలో తాజాగా 16 మంది విద్యార్థినులు డయేరియాతో అస్వస్థతకు గురయ్యారని, గతంలో ఇదే పాఠశాలలో ఇద్దరు విద్యార్థినులు మరణించినా ప్రభుత్వం పాఠాలు నేర్చుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో నెలకొన్న దారుణ పరిస్థితులను జాతీయ మీడియా సైతం ఎండగడుతోందని తెలిపారు. గడచిన 18 నెలల్లో చేబ్రోలు, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం వంటి అనేక ప్రాంతాల్లో డయేరియా ప్రబలి వందలాది మంది అస్వస్థతకు గురై, డజన్ల కొద్దీ మరణాలు సంభవించాయని జగన్ ఆరోపించారు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపానికి స్పష్టమైన నిదర్శనమన్నారు. ఆహార భద్రత, సురక్షిత నీటి సరఫరా వంటి కనీస బాధ్యతలను కూడా ప్రభుత్వం విస్మరించిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా నిద్ర మేల్కొని, రాజకీయ ప్రయోజనాలు పక్కనపెట్టి చిత్తశుద్ధితో పరిస్థితిని సమీక్షించాలని జగన్ డిమాండ్ చేశారు. లోపాలను గుర్తించి సరిదిద్దాలని, సురక్షిత నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపర్చాలని, ఆహార భద్రత పర్యవేక్షణను కఠినంగా అమలు చేయాలని సూచించారు. ప్రజలు ప్రభుత్వం నుంచి అద్భుతాలు కోరుకోవడం లేదని, మరిన్ని ప్రాణాలు పోకముందే మేల్కొని, తగిన చర్యలు చేపట్టాలని మాత్రమే ఆశిస్తున్నారని జగన్ పేర్కొన్నారు.

## ఏపీ సీఎస్‌గా సాయిప్రసాద్.. నేడు బాధ్యతలు

**మొదటిపేజీ తరువాయి**

ఉత్తర్వులు జారీ చేసింది. ఉదయం సచివాలయంలో కొత్త సీఎస్‌గా సాయిప్రసాద్ బాధ్యతలను స్వీకరిస్తారు. 1991 బ్యాచ్ ఏపీ క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి జి. సాయిప్రసాద్ 'ఎంటెక్' చదివారు. సివిల్ సర్వీసులోకి ప్రవేశించి 1992లో వరంగల్ అసిస్టెంట్ కలెక్టర్‌గా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. 1993-95 మధ్య పాడేరు అసిస్టెంట్ కలెక్టర్‌గా గిరిజన ప్రాంతాల్లో సేవలందించారు. 1995 నుంచి 1997 వరకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా... 1997-98 మధ్య కాలంలో కడప జాయింట్ కలెక్టర్‌గా పనిచేశారు. 2000 నుంచి 2003 వరకు కర్నూలు జిల్లా కలెక్టర్‌గా పనిచేశారు. సాయి ప్రసాద్ విద్యుత్ రంగం, గృహనిర్మాణ రంగాల్లో కూడా కీలక బాధ్యతలు నిర్వహించారు. ఏపీ ట్రాన్స్‌కో జాయింట్ ఎండీ, ఈపీడీసీఎల్ సీఎండీ, ఏపీ సీపీడీసీఎల్ సీఎండీ, ఏపీ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్‌గా సేవలందించారు. 2011 నుంచి 2014 వరకు కేంద్ర ప్రభుత్వ ఇంధన శాఖలో సంయుక్త కార్యదర్శిగా కూడా పనిచేశారు. సాయిప్రసాద్ 2014 నుంచి 2019 వరకు ముఖ్యమంత్రి కార్యాలయంలో కార్యదర్శిగా, ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు. ఆ తర్వాత సోలార్ పవర్ కార్పొరేషన్ సీఎండీగా, ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2024 నుంచి జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ ఇప్పుడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించబోతున్నారు.

## ఏపీ హైకోర్టుకు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తి..

**మొదటిపేజీ తరువాయి**

కేంద్రం నుంచి అధికారిక ముద్ర పడడమే తరువాయి, ఆమె అమరావతిలో బాధ్యతలు చేపట్టనున్నారు. సాధారణంగా ఒక ప్రధాన న్యాయమూర్తి పదవీ విరమణ చేసిన తర్వాత కొత్తవారి నియామకం జరిగేది. కానీ, ఈసారి సుప్రీంకోర్టు కొలీజియం తన పనితీరులో కీలక మార్పు తెచ్చింది. ప్రస్తుత సీజేలు రిటైర్ కావడానికి రెండు నెలల ముందే వారి వారసుల పేర్లను కేంద్రానికి పంపిస్తోంది. న్యాయపాలనలో ఎక్కడా విరామం లేకుండా చూడటం, పరిపాలనాపరమైన జాప్యాన్ని నివారించడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన కారణం. మరోవైపు, మద్రాస్ హైకోర్టు సీజేగా జస్టిస్ సుశ్రుత్ అరవింద్ ధర్మాధికారిని కొలీజియం సిఫారసు చేసింది. జస్టిస్ ధర్మాధికారి ప్రస్తుతం మధ్యప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్నారు.

# రచ్చకెక్కిన విజయ్ వ్యక్తిగత జీవితం

**,ఫిబ్రవరి 27, (రిపబ్లిక్ న్యూస్)::** తమిళ సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత విజయ్ వ్యక్తిగత జీవితం చర్చనీయాంశంగా మారింది. ఆయన భార్య సంగీత సంచలన ఆరోపణలు చేశారు. ఐదేళ్ల కిందటే తాము మానసికంగా విడిపోయామని విజయ్ భార్య సంగీత అన్నారు. విజయ్‌కి ఓ నటితో వివాహేతర సంబంధం ఉందని ఆరోపించారు. ఆ నటితో విదేశాలకు, పార్టీలకు విజయ్ వెళ్లారని చెప్పుకొచ్చారు. విజయ్ తనను వేధింపులకు గురి చేస్తున్నారని.. ఇది ఇలాగే కొనసాగితే ఆ నటి పేరు బయటపెడతానంటూ సంగీత హెచ్చరించారు. వివాహేతర సంబంధం ఓ ద్రోహమని సంగీత ఫైర్ అయ్యారు. విజయ్ వివాహేతర సంబంధం గురించి 2021లో తెలిసిందని అన్నారు. ఆ నటితో సంబంధం తెంచుకుంటానని విజయ్ తనతో చెప్పారని ప్రస్తావించారు. మాట తప్పి ఆ సంబంధాన్ని కొనసాగిస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో పదేపదే తమ మధ్య విభేదాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. ఆ నటికి మద్దతుగా విజయ్ మాట్లాడుతూ వచ్చారని.. ఆయన నిర్లక్ష్యం కారణంగా తాను ఒంటరినయ్యానని సంగీత పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆయన భార్య సంగీత చెంగల్‌పట్టు కుటుంబ న్యాయస్థానంలో విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారం తమిళనాడు రాజకీయ, సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివాహ జీవితం సజావుగా కొనసాగడం లేదని, వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. న్యాయస్థానం ఈ పిటిషన్‌ను స్వీకరించగా.. ఏప్రిల్ 20వ తేదీన కోర్టుకు హాజరుకావాలని విజయ్‌కు నోటీసులు జారీ చేసింది.

విజయ్, సంగీత వివాహం 1999లో జరిగింది. సంగీత లండన్‌కు చెందిన తమిళ కుటుంబానికి చెందినవారు. విజయ్ నటుడిగా ఎదుగుతున్న సమయంలో ఆయన అభిమానిగా సంగీత పరిచయం అయ్యారు. ఆ పరిచయం ప్రేమగా మారింది. కుటుంబ సభ్యుల సమ్మతితో వీరిద్దరూ పెళ్లి చేసుకున్నారు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే, వివాహమైన కొంతకాలం తర్వాతే ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలు ప్రారంభమైనట్లు సమాచారం. గత కొన్నేళ్లుగా వీరిద్దరూ వేర్వేరుగా జీవిస్తున్నారని సినీవర్గాల్లో ప్రచారం ఉంది. ప్రత్యేకంగా విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత వ్యక్తిగత జీవితంలో మార్పులు వచ్చాయని కొందరు విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య విభేదాలు మరింత పెరిగినట్లు తెలుస్తోంది. ఇప్పుడు సంగీత విడాకులు కోరుతూ పిటిషన్ వేయడంతో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. విజయ్, త్రిషకు మధ్య సంబంధం ఉందంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల తమిళనాడుకు చెందిన కొందరు రాజకీయ నేతలు సైతం ఇవే కామెంట్స్ చేశారు. విజయ్ త్రిష ఇంటిని విడిచి ప్రజల్లోకి రావాలంటూ బీజేపీ నాయకుడు నయినర్ నాగేంద్రన్ కామెంట్ చేశారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు తమిళనాట పెద్ద వివాదానికి దారి తీశాయి. ఈ వ్యాఖ్యలపై త్రిష తీవ్రంగా స్పందించడం.. ఆ తర్వాత నాగేంద్రన్ క్షమాపణలు చెప్పడంతో వివాదం కాస్త సద్దుమణిగింది. ఇంతలో సంగీత విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించడంతో.. విజయ్ - త్రిష రిలేషన్ ఆరోపణలకు మరింత బలం చేకూరినట్లయ్యింది. విజయ్ ఇటీవలే రాజకీయాల్లోకి ప్రవేశించి తమిళగ వెట్రి కళగం పార్టీని స్థాపించారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను లక్ష్యంగా పెట్టుకుని ఆయన రాజకీయ కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. ఈ సమయంలో వ్యక్తిగత జీవితంలో ఇలాంటి పరిణామం చోటుచేసుకోవడం ఆయన రాజకీయ భవిష్యత్తుపై

ప్రభావం చూపుతుందా అనే చర్చ జరుగుతోంది. అయితే, విజయ్ అభిమానులు మాత్రం ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు. విజయ్ తమిళ సినీ పరిశ్రమలో అత్యంత ప్రజాదరణ పొందిన నటుల్లో ఒకరు. ఆయన వ్యక్తిగత జీవితంపై వచ్చిన ఈ వార్త అభిమానులను కలవరపరిచింది. సోషల్ మీడియాలో అభిమానులు తమ స్పందనలు తెలియజేస్తున్నారు.

# ఈ సారి వర్షాలు అంతంత మాత్రమే..

**- రైతన్నలకు పిడుగులాంటి వార్త ..- అధిక ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశాలు..**

**- మార్కెట్ పరిస్థితులను బట్టి తమ సాగు నిర్ణయాలు తీసుకోవడం ఉత్తమం.. వాతావరణ శాఖ హెచ్చరిక..**

**ఏపీ బ్యూరో, ఫిబ్రవరి 27 - (రిపబ్లిక్ న్యూస్) -**
మదనపల్లి :- ఇంకా వేసవి ప్రారంభమే కాలేదు. కానీ వచ్చే ఖరీఫ్ పై రైతన్నలు ముందుగానే ఆశలు పెట్టుకోవడం సహజమే. వచ్చే సీజన్ లో ఏ పంట వేస్తే దిగుబడొచ్చి లాభాల బాట పడుతుందని రైతన్నలు ఎదురు చూస్తుంటారు. కానీ వర్షపాతం ఎలా ఉంటుందనే గందరగోళంలోను కొందరు రైతన్నలు ఉంటారు. అలా ఉన్న వారికి నిజంగానే వాతావరణ శాఖ షాకింగ్ విషయాన్ని మోసుకొచ్చింది. ఖరీఫ్ సీజన్‌పై ఎల్‌నినో ముప్పు పొంచి ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రైతాంగం అప్రమత్తంగా ఉండటం అవసరమని ఈ ఏడాది వర్షాకాలంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్ అంచనా వేసింది. ముఖ్యంగా మే నెల నుంచి జులై లేదా ఆగస్టు మధ్య కాలంలో ఎల్‌నినో ప్రభావం 50 నుంచి 61 శాతం వరకు ఉండొచ్చని ఇది అక్టోబరు వరకు కొనసాగే ప్రమాదముందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో రుతుపవనాలు బలహీనపడి, సుదీర్ఘ కాలం పాటు పొడి వాతావరణం నెలకొనే అవకాశం ఉంది. దీనివల్ల వర్షాధారిత పంటలు సాగు చేసే రైతులు పెట్టుబడులు కోల్పోయే ప్రమాదముందని, వ్యవసాయ మరియు ఉద్యాన పంటల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరిస్తూ వాళ్లు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




**ప్రత్యామ్నాయ వ్యవసాయ ప్రణాళికలు..**
ఈ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు ఏర్పాటు చేయాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం అధికారులతో సమీక్ష నిర్వహించి, ఎల్‌నినో ప్రభావానికి అనుగుణంగా ప్రత్యామ్నాయ వ్యవసాయ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సాగు నీటి లభ్యతను బట్టి రైతులకు తగిన సూచనలు చేయాలని, తక్కువ నీటితో పండే పంటల వైపు వారిని ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది.

**తుది నివేదిక ఆధారంగా ..**
ఉద్యాన పంటలు సాగు చేసే రైతులు సూక్ష్మసేద్యం (డ్రిప్, స్ప్రింక్లర్) పద్ధతులను అవలంబించడం ద్వారా నీటి ఎద్దడి నుంచి కొంతమేర బయటపడొచ్చని అధికారులు సూచిస్తున్నారు. ఐఎండీ నుంచి ఏప్రిల్‌లో వచ్చే తుది నివేదిక ఆధారంగా క్షేత్రస్థాయిలో రైతులకు మరింత స్పష్టమైన అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.

**మార్చి మొదటి వారంలోనే ..**
మరో వైపు, ప్రస్తుత మార్చి నెలలోనే ఎండల తీవ్రత పెరగనుండటం ఆందోళన కలిగిస్తోంది. మార్చి మొదటి వారంలోనే దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 6.5 డిగ్రీల వరకు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) వెల్లడించింది. మన రాష్ట్రంలోని కోస్తా జిల్లాల్లో సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల అదనపు వేడి పెరగొచ్చని అంచనా వేసింది.

**సీమలో భగభగలు..**
ఇప్పటికే అనంతపురం అధిక ఉష్ణోగ్రత గల ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 36 డిగ్రీలు దాటాయి. ఈ వేసవి మంటల వల్ల సాగులో ఉన్న పంటలకు నీటి ఎద్దడి కలగకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షాభావ పరిస్థితుల కారణంగా భవిష్యత్తులో పండ్లు, కూరగాయలు మరియు వాణిజ్య పంటల ధరలు పెరిగే అవకాశం ఉన్నందున, రైతులు మార్కెట్ పరిస్థితులను బట్టి తమ సాగు నిర్ణయాలు తీసుకోవడం ఉత్తమం..

# మాదక ద్రవ్యాల వినియోగంపై డ్రోన్లతో నిఘా వ్యవస్థను మరింత పటిష్టం..

**- జిల్లాలో కూల్ లిప్ అనే నికోటిన్ పదార్థాన్ని వినియోగించకుండా చర్యలు..**

**- ఎన్జీవోల సమన్వయంతో డి - అడిక్షన్ కేంద్రాన్ని వెంటనే ప్రారంభానికి చర్యలు.. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**- డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రముఖులు..**

**ఏపీ బ్యూరో, ఫిబ్రవరి 27 - (రిపబ్లిక్ న్యూస్) -**
మదనపల్లి :- మాదకద్రవ్య వ్యాధి వినియోగంపై డ్రోన్లతో నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని, మాదక ద్రవ్యాల వినియోగంపై జీరో టోలరెన్స్ తో కలిపి కఠిన చర్యలు చేపట్టాలని జిల్లాలో కూల్ లిప్ అనే నికోటిన్ పదార్థాన్ని వినియోగించకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎన్జీవోల సమన్వయంతో డిఎడిక్షన్ కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మదనపల్లి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తో కలిసి పోలీస్, రెవెన్యూ, విద్య, వైద్య, ఎక్సైజ్, తదితర అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్స్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాదకద్రగాలపై జిల్లాలో చేపడుతున్న వివిధ అవగాహన కార్యక్రమాలను, డ్రోన్లను వినియోగించుకొని చేపట్టిన కార్యక్రమాలు తదితర అంశాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. అన్నమయ్య జిల్లాలోని పాఠశాలలు కళాశాలలలో మాదకద్రకాలపై సుమారు 600కు పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని 3కే రన్ లాంటి





కార్యక్రమాలు నిర్వహించామని వీటిని గ్రామాల స్థాయిలో కూడా నిర్వహిస్తున్నామన్నారు. 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదులు చేయవచ్చున్న అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. మదనపల్లిలో వ్యసన విముక్తి కేంద్రం ( డి - యాక్షన్ ) ఏర్పాటు చేయడం అవసరముందని జిల్లా కలెక్టర్ కు ఎస్పీ వివరించారు. దీనిపై తక్షణమే చర్యలు చేపట్టాలని మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అధికారులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. డ్రోన్లను వినియోగించుకొని మాదకద్రవ్యాలను వాడే వారిపై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. శిక్షణ పొందిన పోలీస్ డాగ్స్ ను వినియోగించుకొని బస్సు స్టేషన్స్ వంటి ప్రాంతాల్లో గంజాయిని వాడే వారిని మరియు రవాణా చేసే వారిని పట్టుకునేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ కార్యక్రమం ద్వారా పాఠశాలలు మరియు కళాశాలల వద్ద మాదకద్రవ్యాల వినియోగాన్ని రూపుమాపేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. ఇటీవల ఒక పాఠశాల వద్ద కూల్ లిప్ అనే నికోటిన్ పదార్థాన్ని అమ్ముతుండగా పోలీసులు గుర్తించారని తమిళనాడు ప్రభుత్వం ఇటీవలే కూల్ లిప్ ను నిషేధించిందని జిల్లా ఎస్పీ కలెక్టర్ కు చెప్పారు. అన్ని పాఠశాలలు మరియు విద్యాసంస్థలలో కూల్ లిప్ నికోటిన్ పదార్థాన్ని నిషేధించే విధంగా చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. ఈగల్ వ్యవస్థ వజ్రప్రహార అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల నిర్మూలన పై వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవలే ముఖ్యమంత్రి సమావేశంలో మాదకద్రవ్యాల నిర్మూలన గురించి చర్చించడం జరిగిందని మాదకద్రవ్యాల పై జీరో టోలరెన్స్ ఉండాలని ముఖ్యమంత్రి సూచించినట్లుగా పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో డి అడిక్షన్ కేంద్రం ఏర్పాటయ్యేంతవరకు జిల్లాలోని ఎన్జీవో లతో మాట్లాడి డి - అడిక్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మానసిక ఆరోగ్య కార్యక్రమాన్ని అమలు చేయాలని, మాదకద్రవ్యాలకు బానిసలైన వారిని కౌన్సిలింగ్ అనంతరం తమ ఇంటికి పంపిన తర్వాత వారిపై దృష్టి పెట్టి మళ్లీ బానిసలు కాకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీనికి అనుగుణంగా పోలీస్ రెవెన్యూ వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ఎస్ హెచ్ ఓ లు ఈగల్ క్లబ్ సభ్యులతో సమన్వయం చేసుకొని మాదకద్రవ్యాల వినియోగాన్ని నిర్మూలించాలన్నారు. అనంతరం డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమం పై గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు..

## బొలెరో ప్రమాదంపై గుడిసె ఆది కృష్ణమ్మ ఆరా

**గాయపడిన వారికి తక్షణ వైద్యసహాయం అందించాలని అధికారులకు సూచన**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 27)**
కర్నూలు జిల్లా ఆస్పరి మండలం పుట్టకలమర్రి గ్రామంలో బొలెరో వాహనం అదుపు తప్పి బోల్తా పడిన ఘటనపై కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ స్పందించారు. వివిధ సమావేశాల నిమిత్తం విజయవాడ లో ఉన్న ఆమె, ప్రమాద వార్త తెలుసుకున్న వెంటనే ఫోన్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడారు.
ఈ ఘటనలో గాయపడిన వారికి తక్షణ వైద్యసహాయం అందించాలని, అవసరమైన చికిత్సలో ఎలాంటి లోటు లేకుండా చూడాలని అధికారులను ఆమె కోరారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.
భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రహదారి భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలకు సూచించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం.



## గుడిబండ గురుకుల జూనియర్ కళాశాలలో ప్రవేశాల ఆహ్వానం

**2026-27 విద్యా సంవత్సరానికి ఎం.పి.సి, బయోపి.సి, సి.ఇ.సి కోర్సులు**

**జూనియర్ ఇంటర్ ప్రవేశ పరీక్ష ద్వారా 140 సీట్లు - ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు తప్పనిసరి**

**గుడిబండ, ఫిబ్రవరి 27 (రిపబ్లిక్ న్యూస్)**
గుడిబండ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల జూనియర్ కళాశాలలో 202627 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం ప్రకటించారు. కళాశాల ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ, ఎం.పి.సి, బయోపి.సి, సి.ఇ.సి కోర్సులలో ప్రవేశం కోరుకునే విద్యార్థులు మార్చి 4, 2026 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జూనియర్ ఇంటర్ ప్రవేశ పరీక్ష ద్వారా మొత్తం 140 సీట్లు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.వెబ్‌సైట్: మహాత్మా జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ బడుగు బలహీన వర్గాల గురుకుల విద్యాసంస్థల సంఘం అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు **మ్జపబిసిడబ్ల్యుఆర్ఇఎస్.అప్సిఎఫ్ఎస్ఎస్.ఇన్**



## చిన్నారి పునర్వికకు విద్యార్థుల అండ ప్రాణరక్షణకు సహాయ హస్తం

**జేబు ఖర్చులు, వెండి ఆభరణాలు అమ్మి విరాళాలు స్పందనతో కన్నీటి పర్యంతమైన తండ్రి సురేష్**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 27)**
ఎస్ఎంఏ టైప్1 అనే అరుదైన వ్యాధితో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న చిన్నారి పునర్వికకు అండగా సమాజం మొత్తం నిలుస్తోంది. ముఖ్యంగా రేపటి పౌరులైన పాఠశాల విద్యార్థులు చూపిన ఔదార్యం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.తమ జేబు ఖర్చులను మాత్రమే కాకుండా, ఎంతో ఇష్టంగా ధరించే వెండి ఆభరణాలను సైతం అమ్మి వచ్చిన మొత్తాన్ని పునర్విక చికిత్స కోసం అందజేశారు. చిన్నారిపై వారి ప్రేమ, మానవత్వం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోంది.ఈ స్పందనను చూసి పునర్విక తండ్రి సురేష్ భావోద్వేగానికి లోనయ్యారు. "నా బిడ్డ ప్రాణాలను కాపాడేందుకు ఇంత మంది ముందుకు వస్తారని నేను ఊహించలేదు. ఆ పిల్లల మంచితనానికి నేను తల వంచుతున్నాను," అని అన్నారు.కర్నూలులో గురువారం ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ప్రోత్సాహం, స్వచ్ఛంద సంస్థల సహకారం మరచిపోలేనిదని తెలిపారు. అలాగే మంత్రి నారా లోకేష్ చేసిన ప్రకటన తమకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు.ప్రస్తుతం వైద్యులు పునర్వికకు మెరుగైన చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారని, సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని సురేష్ అన్నారు



## నిరాధార ఆరోపణలతో నా ప్రతిష్ట దెబ్బతీయొద్దు: సిడిపిఓ మద్దమ్మ

**అంగన్వాడీ టీచర్‌కు విధుల్లో నిర్లక్ష్యం కారణంగానే షోకాజ్ నోటీసు**

**వేధింపుల ఆరోపణలను ఖండించిన ఐసిడిఎస్ అధికారి**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 27)**
కర్నూలు జిల్లా ఆస్పరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్వాడీ టీచర్లను వేధిస్తున్నారనే ప్రచారం పూర్తిగా అసత్యమని సిడిపిఓ మద్దమ్మ స్పష్టం చేశారు. తనపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు సక్రమంగా పనిచేస్తున్నాయని, పర్యవేక్షణలో ఎలాంటి లోపాలు లేవని తెలిపారు. దేవనకొండ మండలం కప్పట్రాళ్ల2 కేంద్రానికి చెందిన టీచర్ ఎం. లక్ష్మీదేవి గ్రామంలో నివసించకుండా ఎమ్మిగనూరు మండలం నుంచి రోజువారీగా రాకపోకలు సాగిస్తున్నారనే ఫిర్యాదులు అందాయని వివరించారు.సంబంధిత టీచర్ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పలుమార్లు మెమోలు జారీ చేసినప్పటికీ మార్పు రాలేదని, అందుకే నిబంధనల ప్రకారం షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. ఆ చర్యల నేపథ్యంలోనే తనపై వేధింపుల ఆరోపణలు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు.తాను ఎవరినీ మానసికంగా వేధించలేదని, కేవలం విధి నిర్వహణలో భాగంగా తీసుకున్న చర్యలను వక్రీకరించడం సరికాదని సిడిపిఓ మద్దమ్మ స్పష్టం చేశారు.



## గుడిబండ మండలంలో జేఏసీ నోటీసుల అందజేత

**చలో విజయవాడకు మద్దతుగా కాంట్రాక్టు సిబ్బంది ఐక్యం**

**మార్చి 6 ఉద్యమానికి గుడిబండలో ఉద్యోగుల సంఘీభావం**

**గుడిబండ, ఫిబ్రవరి 27 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు మార్చి 6న జరగబోయే "చలో విజయవాడ" కార్యక్రమానికి మద్దతుగా గుడిబండ మండలంలో ఎంఈఓ 1 నోటీసులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక స్థాయిలో కాంట్రాక్టు సిబ్బంది ఐక్యంగా ముందుకు వచ్చి తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఆర్ఎంసి అంబరీష్ బాబు, తిప్పేస్వామి, బుడన్ సాబ్, గురుషాంతమ్మ, పిఇటి అజారుద్దీన్, ఐఇఆర్టి సరస్వతి, మండల కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్, ఎంఐఎస్ ఆనంద్, మెసెంజర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. వారు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమానికి మద్దతు తెలుపుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడతామని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక స్థాయిలో ఉద్యోగుల ఏకతా, సంఘీభావం స్పష్టంగా ప్రతిఫలించింది.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన గుంతకల్ యువ నాయకుడు సిబి మంజునాథ్ రెడ్డి



**గుత్తి ఫిబ్రవరి 27 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి మండలం వైస్ సర్పంచ్ తిరుపతి రంగస్వామి మరియు పెద్దక్క ఆహ్వానం మేరకు గుత్తి మండలం ధర్మపురం గ్రామంలో రవి సంధ్యారాణి వివాహ వేడుక కు హాజరై నూతన వధువు వరువులను ఆశీర్వదించిన గుంతకల్లు నియోజకవర్గం వైయస్సార్సీపి యువ నేత సీబీ మంజునాథ్ రెడ్డి గుత్తి టౌన్ మండల మాజీ కన్వీనర్లు గోవర్ధన్ రెడ్డి హుసేన్ పీరా మాజీ జడ్పీటీసీ ప్రవీణ్ కుమార్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ వరదరాజులు మసీనేని రాజేంద్ర ప్రసాద్ రామాంజినేయులు మురళి రంగస్వామి మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీకాంత్ శేఖర్ ఆది రంగనాయకులు పెద్దన్న సురేంద్ర పాల్గొన్నారు

## అవుకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలపై పోలీసుల పర్యవేక్షణ

**అవుకు ఫిబ్రవరి 27 రిపబ్లిక్ (న్యూస్)**
అవుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరుగుతున్న ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షలను బనగానపల్లె రూరల్ సీఐ మంజునాథరెడ్డి అవుకు ఎస్ ఐ జి అశోక్ కలిసి పరిశీలించారు.



పరీక్షలు ఎటువంటి ఆటంకాలు లేకుండా సవ్యంగా నిర్వహించాలంటూ వారు అధ్యాపకులకు సూచనలు ఇచ్చారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి సౌకర్యం, మెడికల్ ఎమర్జెన్సీ సేవలు తదితర మౌలిక వసతులను సిద్ధంగా ఉంచాలని కళాశాల ప్రిన్సిపాల్‌కు ఆదేశించారు.ఈ సందర్భంగా అధికారులు అన్ని పరీక్షా గదులను తనిఖీ చేసి, పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో పోలీసు సిబ్బందిని మోహరించినట్లు తెలిపారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అంతరాయాలు లేకుండా పరీక్షలు రాసేలా అవసరమైన భద్రతా చర్యలు తీసుకున్నామని సీఐ మంజునాథరెడ్డి ఎస్సై జి. అశోక్ పేర్కొన్నారు

## ముందస్తు సమాచారం లేకుండానే వాటర్ కట్


### అవుకు గ్రామంలో ప్రజల ఆగ్రహ జ్వాలలు

**అవుకు ఫిబ్రవరి 27 రిపబ్లిక్ (న్యూస్)**
అవుకు గ్రామంలో నీటి సరఫరా అకస్మాత్తుగా నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అవుకు గ్రామ పంచాయతీ బోర్డు అధికారులు వాటర్ సప్లై నిలిపివేయడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు



గ్రామ ప్రజల వివరాల మేరకు మరమ్మత్తు పనుల నిమిత్తం నీటి సరఫరాను తాత్కాలికంగా నిలిపివేశామని అధికారుల ముందస్తు ప్రకటన లేకపోవడం వల్ల ప్రజలు తాగునీరు కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ముఖ్యంగా వృద్ధులు చిన్నపిల్లలు ఉన్న కుటుంబాలు ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారంపనులు చేయాలంటే ముందుగా గ్రామంలో ప్రకటనలు చేయాలి మైక్ ప్రకటనలు లేదా నోటీసులు ఇచ్చి ఉంటే మేము ముందుగానే నీరు నిల్వ చేసుకునే వాళ్లం అని గ్రామస్తులు వాపోతున్నారుఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి సరఫరాను పునరుద్ధరించడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

## రాజంపేట టౌన్ లో నీలి స్టేన్ హోమ్ ప్రారంభించిన ముక్కా వరలక్ష్మి.





**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 27 రిపబ్లిక్ న్యూస్.** రాజంపేట టౌన్ లో నీలీ స్ట ఇన్ హోమ్ భవనాన్ని కూడా చైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి సతీమణిముక్కా వరలక్ష్మి శుక్రవారం ప్రారంభించడం జరిగినది, పుల్లంపేట మండలం కొత్తలూరు గ్రామస్తులు ఈశ్వరయ్య ఆహ్వానం మేరకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి స్టేన్ హోమ్ ను ప్రారంభించిన



అనంతరం ఆమె మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి పరిశ్రమ గ్రామాల నుండి రాజంపేట టౌన్ లో ఉద్యోగాలు చేసుకుంటూ రూములు దొరక్క అసౌకర్యానికి గురి అవుతూ ఉద్యోగాలు చేసుకుంటూ ఒంటరిగా ఉన్న ఉద్యోగస్తులకు సౌకర్యార్థంగా ఉండేందుకు ఈ స్టే ఇన్ హోమ్ ఎంతో ఉపయోగపడుతుందని స్టే ఇన్ హోమ్ లో ఉండే వారి భద్రత విషయంలో అన్ని చర్యలు ఓనర్ తీసుకుంటున్నారని ముక్కా వరలక్ష్మి అన్నారు నీలి స్టే ఇన్ హోమ్ స్థానికులకు, పరిశ్రమలో పని చేసే వ్యక్తులకు ఉపయోగకరంగా ఉంటుందని, ఇటువంటి వసతి గృహాలు ఏర్పాటు నిరుద్యోగులకు పలు రకాల ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తాయని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు,స్థానికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్నూలులో ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠిన నిఘా

**722 మ్యాట్రిక్స్, 100 ఏఐ సీసీ కెమెరాలతో 24 గంటల పర్యవేక్షణ**
**- నిబంధనలు ఉల్లంఘిస్తే ఈ-చలాన్లు తప్పవు: ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 27)**
కర్నూలు నగరంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వారు, వాహనాల దొంగతనాలకు పాల్పడే వారు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ హెచ్చరించారు. నగరంలోని ప్రధాన రహదారులు, ట్రాఫిక్ కూడళ్లు మరియు రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఆధునిక మ్యాట్రిక్స్, ఏఐ సీసీ కెమెరాల ద్వారా 24 గంటలపాటు కట్టుదిట్టమైన నిఘా కొనసాగుతోందని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఆయన, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే ఆటోలు, భారీ వాహనాలు, టూ వీలర్లు సహా అన్ని రకాల వాహనాలను ఆధునిక మ్యాట్రిక్స్ మరియు ఏఐ సీసీ కెమెరాల ద్వారా గుర్తించి ఆటోమేటిక్ విధానంలో ఈ-చలాన్లు విధిస్తామని తెలిపారు.





రోడ్లపై ఎక్కడపడితే అక్కడ ఆటోలు నిలపడం, అధిక వేగం, స్నేక్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, సైలెన్సర్లు తొలగించి బైక్‌లు నడపడం, రెడ్ సిగ్నల్ దాటడం, మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి ఉల్లంఘనలను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నామని ఎస్పీ వెల్లడించారు.ప్రమాదాలను నివారించేందుకు వాహనదారులు, ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని ఆయన కోరారు. రక్షణ, పర్యవేక్షణ కోసం నగరంలో 722 మ్యాట్రిక్స్ సీసీ కెమెరాలతో పాటు 100 ఏఐ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ పోలీసు శాఖకు ప్రజలు సహకరించాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు

# జనసేనలోకి శాలివాహన సంఘం నాయకుల భారీ చేరిక

**కండువా కప్పి ఆహ్వానించిన ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 27)**
జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలు నచ్చి శాలివాహన సంఘానికి చెందిన నాయకులు, సభ్యులు జనసేన పార్టీలో చేరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుమ్మర/శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పీవీబీ సుబ్బయ్య ఆధ్వర్యంలో ఈ చేరిక కార్యక్రమం జరిగింది.కర్నూలు శాలివాహన సంఘం నగర అధ్యక్షుడు కె.వి. మధు, కమిటీ సభ్యులు కేసీ నాగన్న, సంజీవయ్య, తిరుపతయ్య, కె.వి. అశోక్‌తో పాటు దాదాపు 100 మంది యువకులు, మహిళలు పార్టీ సభ్యత్వం స్వీకరించారు. వారికి జనసేన ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.
ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ, సామాన్యులు మరియు మధ్యతరగతి ప్రజలకు భద్రత కల్పించే ఏకైక పార్టీ జనసేనేనని పేర్కొన్నారు. ప్రస్తుతం అధికారంలో జనసేన కీలక పాత్ర పోషిస్తోందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పోటీకి సిద్ధంగా ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ఆంధ్రప్రదేశ్ దేశంలో అగ్రగామిగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి/బోయ కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ళ మంజునాద్, పాణ్యం నియోజకవర్గ నాయకులు వై. బజారి, కె. షబ్బీర్, బి. సుధాకర్, హుస్సేన్ తదితరులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీమ ఎత్తిపోతలపై కూటమి ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

**: ఎస్వీ మోహన్ రెడ్డి**

**రాయలసీమకు అన్యాయం జరుగుతోందని ఆరోపణలు**

**మార్చి 1న కడపలో సమావేశానికి పిలుపు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 27)**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రాయలసీమ ఎత్తిపోతల పథకం అంశంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలు ప్రశ్నించగా కూటమి నేతలు సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నారని ఆరోపించారు.
తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీమ ఎత్తిపోతలపై ప్రకటన చేసినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అసెంబ్లీలో స్పందించడం లేదన్నారు. చంద్రబాబు తీరుతో రాయలసీమ ఆరు జిల్లాలకు తీరని అన్యాయం జరుగుతోందని విమర్శించారు.
హెరిటేజ్ షేర్ విలువ రూ.654 నుంచి రూ.338కు పడిపోయిందని పేర్కొంటూ, ప్రజా సమస్యలను పక్కనబెట్టి ఇతర విషయాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందన్నారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఇరిగేషన్ అంశంపై కూటమి ప్రభుత్వం సమాధానం ఇవ్వడం లేదని ఆరోపించారు.సీమకు రావాల్సిన 20 టీఎంసీల నీటి విషయంలో చంద్రబాబు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. రెండు లక్షల ఎకరాలకు నీరు అందే అంశంలో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. శ్రీశైలం జలాశయంలో నీటి మట్టం 800 అడుగులకు చేరకముందే తెలంగాణ ప్రభుత్వం నీటిని వినియోగిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.కర్ణాటకలో అల్మట్టి డ్యాం ఎత్తు పెంపు వల్ల సీమకు నీటి ప్రవాహం దెబ్బతింటోందని, దీనిపై కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు. గుండ్రేవుల రిజర్వాయర్‌కు శంకుస్థాపన చేసినప్పటికీ పనులు ప్రారంభం కాలేదని, దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.
అమరావతి అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ రాయలసీమ అవసరాలను విస్మరిస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు వివక్షతకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమానికి పిలుపునిచ్చిందన్నారు.ఈ నేపథ్యంలో మార్చి 1న కడపలో నిర్వహించే సమావేశానికి రాయలసీమ జిల్లాల రైతు సంఘాలు, ప్రజా సంఘాలు భారీగా పాల్గొని మద్దతు ఇవ్వాలని ఎస్వీ మోహన్ రెడ్డి కోరారు.వెలుగొండ టన్నెల్‌ను తానే పూర్తి చేశానని చంద్రబాబు చెబుతున్నది వాస్తవానికి విరుద్ధమని, ఆ ప్రాజెక్టును దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి కాలంలోనే పూర్తి చేశారని ఆయన పేర్కొన్నారు.

# అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం-2005 నోటీసు బోర్డు తప్పనిసరిగా ఏర్పాటు చెయ్యాలి

**: (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్ జిల్లా ఉపాధ్యక్షులు బండిమేకల ఆదినారాయణ**

**గుత్తి ఫిబ్రవరి 27 (రిపబ్లిక్ న్యూస్ )**
అనంతపురం జిల్లాలోని పలు మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం సక్రమంగా అమలు కావడం లేదని ఆర్టీఐ ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు బండిమేకల ఆదినారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆర్టీఐ నోటీస్ బోర్డు తప్పనిసరిగా ఉండాలి. పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ (పి.ఐ.ఓ) ఎవరు, అప్పీల్ అధికారుడు ఎవరు, దరఖాస్తు ఎలా ఇవ్వాలి అనే వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలి. కానీ అనేక కార్యాలయాల్లో ఈ బోర్డులు కనిపించడం లేదు. ప్రజలు ఎవరిని సంప్రదించాలో తెలియని పరిస్థితి నెలకొంది. ఇది పారదర్శక పాలనకు విరుద్ధం అని ప్రశ్నించారు.సమాచార హక్కు చట్టం, 2005 లోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం సమాచారాన్ని స్వచ్ఛందంగా ప్రజలకు అందుబాటులో ఉంచాలి. కార్యాలయ నిర్మాణం,



అధికారుల విధులు, బడ్జెట్ వివరాలు, లబ్ధిదారుల జాబితాలు వంటి సమాచారం బహిరంగంగా ఉండాలి. అయినప్పటికీ కొన్ని కార్యాలయాల్లో ఈ నిబంధనలు పాటించకపోవడం చట్ట విరుద్ధమని తెలిపారు.అదేవిధంగా సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజులలోపు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, కాలయాపన చేయడం, అసంబద్ధ సమాధానాలు ఇవ్వడం, తప్పుడు సమాచారం అందించడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాన్ని అమలు చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులే చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తే సామాన్య పౌరుడు న్యాయం కోసం ఎక్కడికి వెళ్లాలి అని ప్రశ్నించారు.వారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లుతూ కింది డిమాండ్లు చేశారు.జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆర్టీఐ నోటీస్ బోర్డు ఏర్పాటుచేయాలి. పి.ఐ.ఓ మరియు అప్పీల్ అధికారుల పూర్తి వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలి.సెక్షన్ 4(1)(బి) ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలి.చట్టాన్ని ఉల్లంఘించే అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ ఉద్యోగులకు ఆర్టీఐ చట్టంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. సమాచార హక్కు చట్టం ప్రజల హక్కు దాన్ని గౌరవించడం అధికారుల కర్తవ్యం. పారదర్శకత లేకపోతే ప్రజా ఉద్యమం చేపట్టాల్సి వస్తుంది అని స్పష్టం చేశారు.

# ఆర్థిక అక్షరాస్యత అందరికి అవసరం : ఏపీవో ధనంజయ.

**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 27 రిపబ్లిక్ న్యూస్.**

ఆర్థిక అక్షరాస్యత అందరికీ అవసరమని ఓబులవారిపల్లి మండల ఏపీవో ధనుంజయ అన్నారు, ఓబులవారిపల్లి మండలం ముక్కవారిపల్లి పంచాయతీ సచివాలయందగ్గర వీడ్స్ సమస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన గ్రామీణ స్థాయి ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో ఏపీఓ ధనంజయ తెలియజేశారు, మండలంలోని గ్రామాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంత ప్రజల అభివృద్ధి కొరకు బ్యాంకుల ద్వారా ప్రవేశపెట్టిన ప్రజోపకారమైన పథకాల గురించి చిన్నఓరంపాడు సర్పంచి గద్దె సిద్ధమ్మ కుమారుడు పెంచలయ్య అవగాహన సమావేశం నిర్వహించగా ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ప్రసాద్ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు,స్థానిక ప్రజలకు,బ్యాంకు రుణాలు లోన్ల పట్ల అవగాహన కల్పించారు, అర్హులైన లబ్ధిదారులు ఎలా పొందాలి తిరిగి ఎలా చెల్లించాలి వాటి విధివిధానాలు వారికి తెలియజేశారు, విశిష్ట అతిథిగా ఓబులవారిపల్లి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ పుల్లయ్య కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ బ్యాంకుల ఖాతాదారులు అప్రమత్తంగా





ఉండాలని సైబర్ నేరగాళ్లు అధికంగా ఉన్నారని వారి పట్ల జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు చైన్ స్నాచింగ్, దొంగతనాలు జరుగుతున్నాయని ఆన్లైన్ మోసాలు అధికమయ్యాయని ప్రజలు ఖాతాదారులు అప్రమత్తంగా వ్యవహరించడం ఎంతైనా అవసరం అన్నారు,

సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్లు శ్రీహరి, ప్రతాప్ లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని అలాగే నామిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, ఎన్పీఎస్ వాత్సల్య వంటి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేయించుకోని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఖాతాకి కేవైసీ నమోదు, రీకెవైసీ, సికేవైసీ తప్పకుండా చేయించుకోవాలన్నారు. బ్యాంకులలో పదేండ్లకు పైబడి నిర్వీర్యంగా ఉన్న అకౌంట్లలోని డబ్బులను తిరిగి పొందే విధి విధానాలు తెలియజేశారు , ఎం ఎస్ ఎం ఇ లోన్లు,సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం అవసరమైన వారికి ఎన్రోల్మెంట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ధనుంజయ, ఏఎస్ఐ పుల్లయ్య, సర్పంచ్ కుమారుడు గద్దె పెంచలయ్య, వీఆర్వో రాంబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ నవీన్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి



**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి, 27,(రిపబ్లిక్ న్యూస్ ):**

ఎమ్మిగనూరు పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఛైర్మన్ కు వినతిపత్రం అందజేశారు. త్రాగునీటి కొరత, రహదారులు, డ్రైనేజ్, వీధి దీపాల లేమి, శివారు కాలనీల మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ కార్మికుల పెండింగ్ జీతాలు వంటి సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించకపోతే మహాధర్నా చేపడతామని సంఘం జిల్లా కార్యదర్శి చిన్నిప్రసాద్ హెచ్చరించారు.

## జనగణన2027 విజయవంతానికి

# కట్టుబడి పనిచేయాలి

### కేంద్ర, రాష్ట్ర మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాలి: జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 27)**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ జనగణన2027 ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ అధికారులకు సూచించారు.

శుక్రవారం నగరంలోని జి. పుల్లయ్య ఇంజినీరింగ్ & టెక్నాలజీ కళాశాలలో భారత జనగణన2027 తొలి దశలో భాగంగా నిర్వహించనున్న గృహ జాబితా మరియు గృహ జనగణన కార్యక్రమాల సమర్థవంతమైన అమలుపై జిల్లా మరియు చార్జ్ స్థాయి అధికారులకు మూడు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఇందులో భాగంగా తొలి రోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జనగణన దేశ అభివృద్ధికి పునాది వంటిదని పేర్కొన్నారు. ప్రతి పౌరుని వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని, అధికారులు అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు. జనగణన గణాంకాలు ప్రణాళికా రచన, నిధుల కేటాయింపు, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనకు కీలకమని ఆయన స్పష్టం చేశారు. గృహ జాబితా నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించిన ఆయన, గ్రామం నుంచి నగరం వరకు సమన్వయంతో పని చేసి నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో జనగణన2027 కార్యక్రమాన్ని సమగ్రంగా విజయవంతం చేయడానికి అధికారులు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, పురపాలక శాఖల అధికారులు శిక్షణలో పాల్గొన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ శిక్షణలో గృహ జాబితా విధివిధానాలు, డిజిటల్ డేటా సేకరణ, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారం తదితర అంశాలపై నిపుణులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, జనగణన అధికారి జాయింట్ డైరెక్టర్ డా. జగన్నాథ్, డిప్యూటీ డైరెక్టర్ దివాకర్ భరిహా, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, ఆదోని సబ్ కలెక్టర్ (ఇంచార్జి) అజయ్ కుమార్, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీవో (ఇంచార్జి) కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



# అయేషా మీరా హత్య కేసులో న్యాయం జరగలేదు

### - సమత సైనిక్ దళ్-రంగయ్య

**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి, 27,(రిపబ్లిక్ న్యూస్ )**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2007 డిసెంబర్ 7న జరిగిన అయేషా మీరా హత్య కేసు యావత్ రాష్ట్రంలోనే సంచలనం రేపిన ఈ కేసులో సుప్రీం తీర్పును పునరాలోచన చేయాలని సమతా సైనిక్ దళ్ అధికార రాష్ట్ర ప్రతినిధి శ్రీ రంగయ్య గారు తెలిపారు. దాదాపు పందుమ్మిది సంవత్సరాలు సుదీర్ఘ వాదనల మేరకు న్యాయం చేయకుండా అమ్మాయి అవశేషాలను ఖననం చేయండి అని దేటును సుప్రీం ప్రకటించటం చాలా బాధాకరమని దురదృష్టకరం అని తెలిపారు. సిబిఐ నుంచి హైకోర్టు సుప్రీంకోర్టు లలో కూడా అమ్మాయికి న్యాయం జరగకపోతే సామాన్య ప్రజలు న్యాయస్థానాలపై నమ్మకం కోల్పోవలసి వస్తుంది అని తెలిపారు. ఎన్డీఏ కూటమిలో సుప్రీం పావుగా మారిందా???అని ఎస్సీ ఎస్టీ



బీసీ మైనారిటీలపై ఎందుకు న్యాయం జరగడం లేదు అని ఆయన ప్రశ్నించారు. ఈ కేసులో ప్రధాన నిందితులను ఒక ప్రజా ప్రతినిధి కుమారుడి పేరును స్వయాన తల్లిదండ్రులు సుప్రీం కు తెలిపిన పోలీసులు కనీస విచారణ కూడా చేయకపోవడం బాధాకరం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హత్యాచారం ఆపై హత్యగావించబడిన పదిహేడు ఏళ్ల అమ్మాయికి న్యాయం చేయని చట్టాలను తగలబెట్టడని రంగయ్య గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక అమ్మాయి మీద జరిగిన హత్య హత్యాచారం గా కాదని న్యాయదేవత సాక్షిగా సుప్రీం లాంటి అత్యున్నత న్యాయస్థానం న్యాయం చేయడం లో విఫలం అని ఆయన విమర్శించారు. దళితుడైన సత్యంబాబును ప్రధాన ముద్దాయి అంటూ ఎనిమిది సంవత్సరాలు యావజ్జీవ శిక్షను విధిస్తూ ఇప్పుడు ఆధారాలు లేవంటూ ఆయన విడుదల చేయటం న్యాయస్థానాలపై ప్రజలకు ఉండే నమ్మకాన్ని పూర్తిగా కోల్పోతున్నారని ఆయన తెలిపారు. హత్యలు హత్యాచారాలు మానభంగాలు గావించబడ్డ దళిత ఎస్సి ఎస్టి బిసి మైనారిటీ వర్గాలకు చట్టాలు వర్తించవా అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా అయేషా మీరా హత్య కేసులో తీర్పును సుప్రీమ్ పునరాలోచన చేయాలని తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమం లో పెద్దలు పూజారి నాగప్ప రాజోలుప్ప పరమేష్ రాము గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లి శాసనసభ్యుల చొరవతో నూతన ఆలయ ప్రారంభోత్సవం..

### కన్నుల పండుగగా భక్తి పారవశ్యంలో వివిధ దేవత విగ్రహాల ప్రతిష్ట..

**అన్నమయ్య జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 27 - (రిపబ్లిక్ న్యూస్) -**

మదనపల్లి :- స్థానిక నియోజకవర్గ పరిధిలోని తంబళ్లపల్లి మండల కేంద్రంలో వెలసి దక్షిణ కాశీగా పిలవబడుతూ భక్తులు కోరిన కోరికలు తీర్చే మల్లయ్యగా సంతాన ప్రాప్తి అమ్మవారిగా విరాజిల్లుతూ సుమారు 800 సంవత్సరాల పురాతన మల్లయ్య కొండ లో కొలువైన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారిని శుక్రవారం సతీ సమేతంగా తంబళ్లపల్లి శాసనసభ్యులు ద్వారకానాథ్ రెడ్డి, కవితమ్మ లు దర్శించుకున్నారు. ఆలయ గౌరవ మర్యాదలతో వీరిని ఆలయ పూజారులు పూర్ణకుంభాలతో ఆలయ మాజీ చైర్మన్ మల్ రెడ్డి స్వాగతం పలికారు. స్వామి వారికి, అమ్మవారికి వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో, నియమ నిష్ఠలతో వివిధ నది జలాలతో, పంచామృతాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఆలయ పూజారులచే ఆశీర్వచనం స్వీకరించారు. తీర్థ ప్రసాదాలు పుచ్చుకున్నారు. స్వామివారి అమ్మవారి వస్త్రాలను కప్పి ఆశీర్వదించారు. అనంతరం పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి చొరవతో మల్లయ్య కొండ కింద భాగాన అన్నదాన సముదాయం వద్ద నూతనంగా విఘ్నేశ్వరుడి ఆలయ నిర్మాణం పూర్తయి వివిధ దేవతల విగ్రహ ప్రతిష్టాపనకు రెండు రోజులుగా వేద పండితులచే శాస్త్రోప్తంగా పలు పూజా కార్యక్రమాలు భక్తులను



కనువిందు చేశాయి. ఈ పూజ కార్యక్రమానికి ద్వారకానాథ్ రెడ్డి, కవితమ్మ దంపతులు సతీ సమేతంగా పాల్గొన్నారు. గురువారం రాత్రి ఆలయంలో వేద పండితుల మంత్రోచ్ఛారణలతో శాస్త్రప్తంగా కలిశ ప్రతిష్ట గావించి మహాగణపతికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోను ద్వారకానాథ్ రెడ్డి సతీమణి కవితమ్మ పాల్గొన్నారు. ఇక శుక్రవారం వేకువ జామున నుండే గణపతి హోమం, అభిషేకం, ప్రాణ ప్రతిష్ట, శిఖర పూజ, ఆంజనేయ స్వామి, వినాయకుడు, ఏనుగు మల్లమ్మల విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరికి వేద పండితుల సహస్రాహస్తాలతో వివిధ పుష్పాలతో అలంకరించి భక్తులను కనువిందు చేశాయి. వేద పండితులచే హోమాధి కార్యక్రమాలు నిర్వహించి ద్వారకానాథ్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేశారు. తదనంతరం మహాశివుడికి ఎంతో ప్రీతికరమైన మహా కుంభాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కుంభాభిషేకాన్ని ప్రత్యక్షంగా చూసేందుకు వందలాదిగా తరలివచ్చారు. వేద పండితులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి దంపతులకు మరియు అనుచరులకు, భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆఖరిగా ద్వారకానాథ్ రెడ్డి దంపతులను కూర్చోబెట్టి వేద పండితులచే వేద ఆశీర్వచనం గావించి స్వామివారి వస్త్రాలను కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ ఆముదాల మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి ఆర్ సి ఈశ్వర్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఉమాపతి రెడ్డి, మండలాధ్యక్షుడు రేపన చౌడేశ్వర, ఎంపీపీ శ్యామల కోటిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మల్లయ్య కొండ మాజీ చైర్మన్ మల్ రెడ్డి, ఎంపీటీసీలు పద్మనాభ రెడ్డి, మహేష్, వైస్ ఎంపీపీ కరీం, బూత్ కమిటీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, రెడ్డి మల్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, కిషోర్ రెడ్డి, జయ నారాయణరెడ్డి, బాలకృష్ణారెడ్డి, కె.వి రమణ పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు, తంబళ్లపల్లి ప్రజలు పాల్గొన్నారు..

## పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అనుచరుడు కుమార్తె రిసెప్షన్ కు హాజరు



**కల్లూరు ప్రతినిధి, ఫిబ్రవరి 27, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

శుక్రవారం రోజు కర్నూలు నగరంలోని గుత్తి పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయం నందు కాటసాని రామభూపాల్ రెడ్డి అనుచరుడు జయరాం ఆహ్వానం మేరకు కుమార్తె రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వైయస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రైల్వే కోడూరులో హస్తి బాలకృష్ణ పార్థివదేహానికి నివాళులు అర్పించిన కూడా చైర్మన్

**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 27 రిపబ్లిక్ న్యూస్.**

రైల్వే కోడూరు పట్టణం లోని శ్రీరామ్ నగర్ ప్రాంతానికి చెందిన హస్తి బాలకృష్ణ శుక్రవారం మరణించారు విషయం తెలుసుకున్న కూడా చైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి శ్రీరామ్ నగర్ లోని వారి స్వగృహం చేరుకుని పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయనకు స్వర్గ ప్రాప్తి కలగాలని దేవుని కోరుకున్నాం అన్నారు అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు బాలకృష్ణ మరణం కుటుంబానికి తీరనిలోటని తెలుగుదేశం పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని ఆయన వారికి భరోసా ఇచ్చారు.

**అధికారిక ప్రజా దర్బార్ -**

రైల్వే కోడూరు మండలం రాఘవ రాజాపురం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం కూడా చైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది, నియోజకవర్గంలో పలు ప్రాంతాల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో ప్రజాధర్బాలలో పాల్గొని వారి సమస్యల వినతి పత్రాలను



ఆయనకు అందడం జరిగినది వినతి పత్రాలు పరిశీలించిన అనంతరం సంబంధిత శాఖల అధికారులకు టెలిఫోన్ ద్వారా సమస్య ల తీరు తెన్నులను వివరించి సత్వరమే లబ్ధిదారుల న్యాయమైన కోరికలను పరిష్కరించాలని ఆయన వారికి సూచించారు అనంతరం సమస్యలు ఉన్న వినిత పత్రాలను అక్కడ పాల్గొన్న అధికారులకు అందజేసిద్దాలను పరిశీలించి తగు న్యాయం లబ్ధిదారులు చేయాలని వారికి రూపానంద రెడ్డి తెలియజేశారు ఓబులవారిపల్లె మండలం ముక్కావారిపల్లి మా స్వగృహంలో ప్రతిరోజు ప్రజల సౌకర్యార్థం ఉదయం 7 గంటల నుండి రాత్రి పది గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజా సమస్యల



పరిష్కారం కోసం పాటుపడుతున్నామని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో వారానికి ఒకరోజు అధికారిక ప్రజాదర్బాల నిర్వహిస్తున్నామని ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఈ దర్బారు నడుస్తున్నదని ఆయన అన్నారు కోడూరు నియోజకవర్గం అభివృద్ధికి దాదాపు 200 కోట్ల రూపాయల నిధులను కూడా ఆయన మంజూరు చేయుటకు సుముఖత వ్యక్తం చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో అన్ని మండలాల రెవెన్యూ మండల అభివృద్ధి పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి అన్ని శాఖల అధికారులు, ఎన్డీఏ కుటుంబ నేతలు కార్యకర్తలు ప్రజలు పాల్గొని ప్రజాదర్బార్ విజయవంతంగ నిర్వహించడం జరిగిందన్నారు.

# సిద్ధాంతమే పునాది .. కార్యకర్తలే బలం

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్



**అనంతపురం ప్రతినిధి, ఫిబ్రవరి 27,(రిపబ్లిక్ న్యూస్):** నగరంలో ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం 10:45 అలెగ్జాండర్ లగ్జరీ హోటల్ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాస్, వెంకటేశ్వర రెడ్డి,రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి రాష్ట్ర సెల్స్ కన్వీనర్ కనుంపల్లి చిరంజీవిరెడ్డి, రాష్ట్ర యువమోర్చా అధ్యక్షులు సునీల్ రెడ్డికర్నూలు, నంద్యాల జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ పథకాల్లో ప్రజలందరూ భాగస్వామ్యం

ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి మండలంలో ప్రశిక్ష అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో జరగని అభివృద్ధిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్నారని, మోదీ చేసిన అంశాలను ప్రజలకు వివరిస్తామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని మాధవ్ తెలిపారు. మండల స్థాయి ప్రశిక్షణ కార్యక్రమంలో ఏడు కాలాంశాలను నిర్వహించే విధంగా, కేంద్ర పథకాలు, పార్టీ కార్యాచరణ, కార్యకర్తల నియమావళి, బూతు యొక్క స్థాయి నిర్మాణం చేపట్టనున్నామన్నారు. వాటితోపాటు ముఖ్యంగా "చేరువ"అనే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వ పథకాల్లో ప్రజలందరినీ భాగస్వామ్యం చేసే విధంగా ప్రజల్లోకి చేరే విధంగా పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా
"జనతా వారధి"వేదికను చేపట్టబోతున్నామని, ప్రతి కలెక్టర్ కార్యాలయాల్లో, ప్రతి తహసిల్దార్ కార్యాలయాల్లో సహాయ డెస్క్ ను నిర్వహిస్తున్నామన్నారు. అలాగే పార్టీ కార్యాలయంలో కూడా ఫిర్యాదులు తీసుకుని ప్రభుత్వ ఆధారంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా నిర్వహించే విధంగా పార్టీ నుంచి "జనతా వారధి" నుంచి నిర్వహించునున్నట్లు తెలిపారు. ప్రతి ఊరిలోనూ పార్టీ జెండా ఎగరాలని జండాతో పాటు ఆ గ్రామంలో చేస్తున్న అభివృద్ధి ప్రజలకు కళ్లకు కట్టినట్లు చూపించాలన్నారు. ప్రతి కార్యకర్త గర్వపడే విధంగా ఆ గ్రామంలో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో నరేంద్ర మోధీ గారి భాగస్వామ్యం భారతీయ జనతా పార్టీ భాగస్వామ్యం ఎంతుందో అని చూపించే విధంగా అక్కడ జెండా ఆధారంగా గ్రామ కమిటీ ఆధారంగా "మన ఊరు మన జెండా" కార్యక్రమాన్ని తీసుకెళు _న్నామన్నారు.

### పార్టీ ఈ స్థాయికి రావడానికి దయాళ్ జీ ప్రధాన భూమిక

అలాగే ప్రపంచంలో ఏ దేశాధినేత చేయని విధంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజలందరిని చేరువు చేసే విధంగా అనేక అంశాలను అనేక ప్రాంతాల గొప్పతనాన్ని వివరించడం అద్భుతాలు చేసిన వారిని అభినందిస్తూ ప్రజలకు తెలిసే విధంగా " మన్ కీ బాత్"అనే గొప్ప కార్యక్రమాన్ని ఈనెల చివరి ఆదివారం నిర్వహిస్తున్నామన్నారు. ఈ యొక్క కార్యక్రమాన్ని విస్తృతస్థాయిలో చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం ప్రతి విశ్వవిద్యాలయం, కళాశాల, స్కూల్ ల వరకు తీసుకెళ్లే విధంగా ఒక వ్యవస్థ నిర్మాణం చేయాలని అనేక అంశాలపై ఒక క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా "మన్ కీ బాత్" కార్యక్రమం ద్వారా కమిటీల నిర్వహణ ఏర్పాటు చెప్పడం జరుగుతుందని 24 గంటల పాటు మండల స్థాయి ప్రశిక్షణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ముందు రోజు రాత్రి ప్రశిక్షణ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మరుసటి రోజు ఉదయం యోగ, వ్యాయమం చేసిన తర్వాత ఏడు కాలాంశాలను చేపట్టి అనంతరం ఆహ్లాదకర వాతావరణంలో రాష్ట్రంలో ఉండే ప్రతి మండలంలో ప్రశిక్షణ నిర్వహించినట్లు తెలిపారు. వాటిలో భాగంగా మండల స్థాయిలో పెద్ద ఎత్తున నాలుగు జిల్లాల శిక్షకుల శిక్షణ వక్తల యొక్క ప్రశిక్షణ కార్యక్రమం



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏడు కాలాంశాలపై వీరందరికీ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా పార్టీ వినూత్నంగా రాష్ట్రవ్యాప్తంగా చిట్టచివరి వ్యక్తి వరకు సిద్ధాంతం పార్టీ చరిత్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళుతున్నారో ప్రతి అంశాన్ని ప్రతి కార్యకర్తకు అవగాహన కల్పించే విధంగా పెద్ద ఎత్తున ప్రశిక్షణ అభియాన్ నిర్వహిస్తున్నామన్నారు. పండిత్ దీన్ దయాళ్ జీ సిద్ధాంత కర్త పార్టీ ఈ స్థాయికి రావడానికి ప్రధాన భూమిక పోషించిన పండిట్ దయాళ్ జీ ప్రేరణలో ఈ యొక్క కార్యక్రమం చేపట్టనున్నామన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సర్వవ్యాప్తి, సర్వస్పర్శవ్యాలని చెప్పి అన్ని వర్గాల ప్రజలను కూడా తట్టి లేపాలి, ప్రతి కార్యకర్త తన్ మన్ దన్ పూర్వకంగా పార్టీలో పని చేసే విధంగా వారందరినీ కార్యోన్ముఖులు
చేసే విధంగా ప్రశిక్షణ మహా అభియాన్ ఉపయోగపడుతుందని అందరూ కలిసి ముందుకెళ్లాలని ఆ విధంగా పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. ఈ సందర్భంగా అనంతపురం, శ్రీ సత్య సాయి, కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచి హాజరైన ప్రశిక్షకులకు పార్టీ సిద్ధాంతిక పునాదులు, సంస్థాగత నిర్మాణం పై అవగాహన కల్పించారు. రాబోవు రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఐసిడిఎస్‌కు తగిన నిధులు కేటాయించాలి

## అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 32వేలు ఇవ్వాలి - రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ఓబులు డిమాండ్

**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 27, (రిపబ్లిక్ న్యూస్):** ఐసిడిఎస్ పథకానికి రాష్ట్ర బడ్జెట్‌లో గణనీయంగా నిధులు పెంచాలని, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు కనీస వేతనం రూ. 32 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షురాలు శకుంతల అధ్యక్షత వహించారు.





### అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం సిగ్గుచేటు

ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబులు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె. రమాదేవి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాజంలో అత్యంత పేద గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సేవలందిస్తున్న అంగన్వాడీ సిబ్బందిని నిర్లక్ష్యం చేయడం అమానుషమని తీవ్రంగా విమర్శించారు. దేశవ్యాప్తంగా అమలవుతున్న ఐసిడిఎస్ పథకానికి 50 సంవత్సరాలు పూర్తయినా అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం సిగ్గుచేటన్నారు. కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ వంటి మౌలిక హక్కులు ఇప్పటికీ అమలు చేయకపోవడం ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక ధోరణిని బహిర్గతం చేస్తోందన్నారు. ఒకవైపు ఐదు సంవత్సరాలు ప్రజాప్రతినిధులుగా ఉన్నవారికి జీవితకాల పెన్షన్లు, సౌకర్యాలు కల్పిస్తే, దశాబ్దాలుగా సేవలందిస్తున్న అంగన్వాడీలకు ఎందుకు ఆ హక్కులు ఉండకూడదని ప్రశ్నించారు. దీనిపై పాలకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత 7 సంవత్సరాల్లో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినా 2019 నుండి అంగన్వాడీల వేతనాల్లో ఒక్క రూపాయి పెంపు కూడా జరగలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించిన సందర్భంలో 2024 జూలైలో ఇచ్చిన రాతపూర్వక హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు.

### ప్రీస్కూల్ పిల్లలకు స్నాక్స్ నిలిపివేయడం దుర్మార్గం

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు వేల కోట్లు రాయితీలు ప్రకటిస్తూ ఐసిడిఎస్‌కు మాత్రం తగిన నిధులు కేటాయించకపోవడం దురుద్దేశపూరితమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌లో కూడా ఐసిడిఎస్‌కు, అంగన్వాడీలకు సరిపడ నిధులు లేకపోవడం అన్యాయమన్నారు. బాలసంజీవి, పోషణ ప్లస్, సాక్ష్యం వంటి పథకాలకు కేటాయింపులు నామమాత్రంగానే ఉన్నాయని తెలిపారు.ప్రీస్కూల్ పిల్లలకు ఇస్తున్న సాయంత్రం స్నాక్స్ నిలిపివేయడం దుర్మార్గమని, లబ్ధిదారులకు బియ్యం, ఆయిల్, కందిపప్పు పరిమాణం పెంచాలని, మెనూ ఛార్జీలు పెంచాలని, గ్యాస్ ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

### సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయండి

పెండింగ్‌లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, 1810 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మే నెలలో ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా అంగన్వాడీలకు కూడా వేసవి సెలవులు ప్రకటించాలని, మార్నింగ్ స్కూల్ జీఓ వెంటనే ఇవ్వాలని కోరారు. అంగన్వాడీలకు అర్బన్‌రూరల్ తేడా లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలని స్పష్టం చేశారు. మార్చి 2న విజయవాడ అలంకార్ సెంటర్‌లో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని అన్ని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లకు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్, రామాంజనేయులు, ఉమాగౌడు, వెంకటనారాయణ, ఏటీఎం నాగరాజు, ఎస్ఎఫ్ఐ నాయకులు గిరి, శివ, సాయి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సూరి, అంగన్వాడీ జిల్లా కోశాధికారి కాత్యాయని, రేష్మ, శ్రీదేవి, మేరీ, షాహినా, మహాలక్ష్మి, పాతక్క, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలకు భారీ ఆర్థిక సాయం అందజేత

## సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ క్యాప్టెన్ పి. సత్య ప్రసాద్ -భూమి కేటాయింపు పై తగిన చర్యలు తీసుకుంటాం

**అనంతపురం సంక్షేమం, ఫిబ్రవరి 27, (రిపబ్లిక్ న్యూస్):** వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలకు భారీ ఆర్థిక సాయాన్ని ఏపీ సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ క్యాప్టెన్ పి. సత్య ప్రసాద్ అందించారు. శుక్రవారం అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ ఎం. బాలాజీతో కలిసి శుక్రవారం జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా, ఫిజికల్ క్యాజువాల్టీ ఆర్థిక సహాయం కింద రూ. లక్ష విలువైన చెక్కును రామావత్ పార్వతికి, భర్త నెం.14930268కె హవ్ (లేట్) కె. అనిల్ కుమార్ జిల్లా డైరెక్టర్ అందజేశారు. అలాగే శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన దరపనేని శ్రావణికి కూడా రూ. లక్ష విలువైన ఫిజికల్ క్యాజువాల్టీ ఆర్థిక సహాయ చెక్కు అందజేశారు. అనంతరం జాతీయ రహదారి విస్తరణ కారణంగా భాగంగా కూల్చివేయబడిన అనంతపురం సైనిక్ భవన్ (పాత భవనం)ను డైరెక్టర్ పరిశీలించి, కూల్చివేసిన భాగాన్ని పునర్నిర్మించడం లేదా మొత్తం భవనాన్ని పునరుద్ధరించడంపై స్థల పరిశీలన చేశారు.




**మాజీ సైనికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తాం**

అలాగే, యుద్ధంలో వీరమరణం పొందిన జవాన్ నెం.2706636డబ్ల్యు హవ్ (క్లర్క్ ఎస్‌డీ) నరేష్ సాకే, 21 గ్రెనేడియర్స్ భార్య సునీత నివాసాన్ని గర్లదిన్నె గ్రామం, అనంతపురం జిల్లాలో డైరెక్టర్ సందర్శించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రాష్ట్ర ప్రభుత్వ నియమావళి ప్రకారం ఎక్స్‌గ్రేషియా, కారుణ్య నియామకం, గృహ స్థలం, వ్యవసాయ భూమి కేటాయింపు వంటి అర్హత కలిగిన అన్ని ప్రయోజనాలు అందేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇంకా, అనంతపురం జిల్లా సైనిక్ వెల్ఫేర్ కార్యాలయంలో మాజీ సైనికులు ఈ ఎస్ ఎం సంఘ ప్రతినిధులతో డైరెక్టర్ సమావేశమై, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను విన్నారు. వాటి పరిష్కారానికి ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ గరిష్టంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా సైనిక్ వెల్ఫేర్ కార్యాలయంలోని ఫైళ్లు, రిజిస్టర్లు, కార్యాలయ పనితీరును డైరెక్టర్ తనిఖీ చేశారు. ఈ పర్యటన ద్వారా మాజీ సైనికులు, యుద్ధ వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలు, వారి సంక్షేమం పట్ల సైనిక్ వెల్ఫేర్ డైరెక్టరేట్ నిబద్ధతను మరోసారి స్పష్టంగా చాటింది.

# జాతీయ ఆస్ట్రానమీ సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో భాష్యం విద్యార్థుల విజయ దుందుభి



**అనంతపురం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 27, (రిపబ్లిక్ న్యూస్)** నగరంలోని హౌసింగ్ బోర్డు నందు గల భాష్యం పాఠశాల విద్యార్థుల జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్, పట్టణ డిఎస్పి వి.శ్రీనివాసరావు విద్యార్థులను అభినందించారు. భాష్యం విద్యాసంస్థల విద్యార్థులతో ఎస్పీ జగదీష్ సరదాగా కాసేపు ముచ్చటించారు. విద్యార్థులను వారు సాధించిన ర్యాంకులను తెలుసుకొని ప్రత్యేకంగా అభినందించారు. భాష్యం స్కూల్ విద్యార్థులకు జాతీయస్థాయి లో 100లోపు 11 ర్యాంకులు1000 లోపు 16 ర్యాంకులు సాధించడం చాలా గర్వంగా ఉందని అన్నారు. హాసిని జాతీయ స్థాయి ర్యాంక్, 74 స్టేట్ ర్యాంక్ 10, క్రితిక్ సింహ జాతీయస్థాయి ర్యాంక్ 74 రాష్ట్రస్థాయి ర్యాంకు 10, ఎం.రూపిక జాతీయస్థాయి ర్యాంక్ రాష్ట్రస్థాయి 74 ర్యాంక్ 10, హర్షిత్ రెడ్డి జాతీయ స్థాయి ర్యాంక్ 134 రాష్ట్రస్థాయి ర్యాంక్ 21, గుణచరణ్ జాతీయస్థాయి ర్యాంక్ 134 రాష్ట్రస్థాయి 21, దర్శిని జాతీయస్థాయి ర్యాంక్ 134 రాష్ట్రస్థాయి ర్యాంక్ 21, వర్షిత్ జాతీయస్థాయి ర్యాంక్ 134 రాష్ట్రస్థాయి 21, జక్వాన్ జాతీయస్థాయి ర్యాంక్ 393 రాష్ట్రస్థాయి ర్యాంక్ 63, కృష్ణ చైతన్య జాతీయస్థాయి ర్యాంకు 393 రాష్ట్రస్థాయి ర్యాంక్ 63,యుక్తాభిరామ్ జాతీయస్థాయి ర్యాంక్ 681 రాష్ట్రస్థాయి ర్యాంకు 98, వేద వర్షిత జాతీయస్థాయి ర్యాంక్ 215 స్టేట్ ర్యాంక్ 67, బవేష్ జాతీయస్థాయి ర్యాంక్ 8 11 స్టేట్ ర్యాంక్ 259, హఫ్సా సుల్తానా జాతీయ స్థాయి ర్యాంక్ 1093 హర్షవర్ధ నేషనల్ ర్యాంక్ 367 స్టేట్ ర్యాంక్ 74. పూర్ణ శ్రీ జాతీయస్థాయి 1081 నేషనల్ ర్యాంకులు 100 లోపు 11 మందికి 1000 లోపు 16 మందికి రావడం చాలా గర్వంగా ఉందని విద్యార్థులు క్రమశిక్షణతో పట్టుదలతో చదివితే ఏదైనా సాధ్యమవుతుందని వారు విద్యార్థులను వెన్నుతట్టి ప్రోత్సహించారు.




# పంచాయతీ కార్మికులకు ప్రభుత్వమే జీతాలు చెల్లించాలి

## రూ. 21 వేల వేతనం పంచాయతీ కార్మికులకు చెల్లించాలి -జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికుల ధర్నా.. సిఐటియు డిమాండ్

**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 27, (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాలకు పిలుపునిచ్చింది. అందులో భాగంగా అనంతపురం జిల్లాలోని వివిధ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులందరూ సిఐటియు గ్రామపంచాయతీ, యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, స్థానిక సంగమేష్ సర్కిల్ నుండి, వినూత్నంగా,పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గారి మాస్కులు ధరించి, కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీగా కొనసాగి, అక్కడ ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నాకు,గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు మధు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా సిఐటియు, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మన్నీల రామాంజనేయులు,మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణ, జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు, సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి, సిఐటియు నగర అధ్యక్షులు వెంకటనారాయణ,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఉమా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**గ్రామపంచాయతీలో బకాయి వేతనాలు ఇప్పించండి**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పంచాయతీ కార్మికులకు నిధులు మంజూరు చేయాలని, గ్రామపంచాయతీలలో పనిచేసే





కార్మికులందరికి రాష్ట్రవ్యాప్తంగా ఒకే వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే పంచాయతీలతో సంబంధం లేకుండా జీతాలు చెల్లించాలని, తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న తరహా ఇక్కడ కూడా చెల్లించాలని, మున్సిపల్ కార్మికులకు ఇస్తున్న 21 వేల వేతనం పంచాయతీ కార్మికులకు కూడా ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించారన్నారు.

**పంచాయతీ కార్మికుల సమస్యల పై ఇకనైనా స్పందిస్తారా**

అందులో భాగంగా అంతక్రియలకు రూ. 20 వేల రూపాయలు చెల్లించాలని, గ్రామపంచాయతీలో బకాయిపడిన వేతనాలు ఇప్పించాలని, పెండింగ్లో ఉన్న పోస్ట్ శాంక్షన్లు తీసుకోవాలని, పనిముట్లు,బట్టలు, కొబ్బరి నూనె, సబ్బులు, ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్మికులు అనేక రోజులుగా ఆందోళన చేస్తున్న కూడా ప్రభుత్వం స్పందించడం లేదని, ఈ శాఖకు మంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ ఒక్కరోజు కూడా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల గురించి చర్చించిన సందర్భం లేదని లేదని, కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదని, ఈ ప్రభుత్వం వచ్చి 22 నెలలు గడుస్తున్నా, ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క సమస్య పరిష్కారం చూపలేదని వారు దుయ్యబట్టారు. గత్యంతరం లేకనే కార్మికులు ఆందోళన బాట పట్టాల్సి వచ్చిందని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలని, రాష్ట్రంలో 13వేల పంచాయతీలలో పనిచేస్తున్న సుమారు 40 వేల పంచాయతీ కార్మికుల సమస్యల పైన స్పందించాలని, లేకపోతే చలో విజయవాడ చేపట్టి పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ మలోల గారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ, యూనియన్ జిల్లా కోశాధికారి నూర్ భాషా, జిల్లా నాయకులు, పెద్దన్న,బాలాజీ నాయక్, వీరాంజనేయులు, నాగభూషణ,ఆది, శంకర్ నాయక్, నాగముని,నల్లప్ప, సంధ్యా, కుల్లాయమ్మ, రామకృష్ణ, మూర్తి,లింగమయ్య ,నర్సింహులు, మున్నా,సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# చీప్ ....లిక్కర్ పాలసీ కేసు



**ఫిబ్రవరి 27, (రిపబ్లిక్ న్యూస్):**
లిక్కర్ కేసు ఉత్తిదే అని తేలిపోయింది. అభియోగాలు కాదు..ఆధారాలు చూపండి అని కోర్టు వేసిన ప్రశ్నలకు సిబిఐ బిక్కచచ్చిందనే చెప్పాలి. అభియోగాలు సరే..ఆధారాలు ఉన్నాయా అని నిలదీసింది. ఆధారాలు లేకుండా ఎలా కేసు నమోదు చేశారని ప్రశ్నించింది. ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఢిల్లీ లిక్కర్ కేసును కొట్టివేసింది. ఈ వ్యవహారంతో ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా 23మంది నిర్దోషులగా కోర్టు తేల్చింది. ఇంతవరకు బాగానే ఉన్నా..సిబిఐ ఎందుకింత నిర్లక్ష్యంగా, నిస్తేజంగా తయారయ్యిందన్న అనుమానం కలుగుతోంది. సిబిఐ లాంటి సంస్థ లిక్కర్ పాలసీ కేసులో పక్కా ఆధారాలు లేకుండా ఎందుకింత డ్రామా నడిపిందన్నదే అనుమానం. ఇక్కడే ఆధారాలు లేవని కోర్టు తేల్చింది. అయినా హైకోర్టులో సవాల్ చేస్తామని చెబుతోంది. అక్కడా ఇలాగే ఎదురుదెబ్బలు తప్పవంటే...ఆధారాలు రెడీ చేసుకోవాలి. అలాంటి ఆధారాలు ఉన్నాయా అన్నది సిబిఐకే తెలియాలి. నిజానికి ఈ కేసులో ఆధారాలు ఉండివుంటే సిబిఐ బలంగా పోరాడి ఉండేది. కానీ ఆధారాలు లేకుండా కేసులు పెట్టడం వల్ల కేజ్రీవాల్ రాజకీయ జీవితం దెబ్బతింది. కవిత రాజకీయ జీవితం దెబ్బతింది. అంటే ఇదంతా ఓ పద్దతి ప్రకారం, ఓ ప్లాన్ ప్రకారం జరిగిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఆయేషా మీరా కేసు, వైఎస్ వివేకానంద కేసు, ఇప్పుడు లిక్కర్ పాలసీ కేసు కూడా తుస్సుమంది. ఏ విషయంలోనూ సిబిఐ విజయం సాధించలేదు.

అయితే రాజకీయంగా మోడీ, అమిత్ షాలు విజయం సాధించారు. ఈ కేసులతో వారు రాజకీయంగా లబ్ది పొందారనే చెప్పాలి. ఇకపోతే ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీ సిఎంను ఆరు నెలలపాటు జైలులో పెట్టారు. మనీష్ సిసోడియాను రెండేళ్లకు పైగానే జైల్లో పెట్టారు. కవితను కూడా ఓ ఆరు నెలలు జైల్లో పెట్టారు. ఇప్పుడు వారి జీవితాల్లో ఓ మచ్చ పడింది. వారు నిర్దోషుల ని కోర్టు తెలిపింది. అయితే ఈ జైలు జీవితం అనుభవించడానికి కారణమైన సిబిఐ ఏం సమాధానం చెబుతుందన్నదే ప్రశ్న. పలుకుబడి ఉన్నవారే ఇంతటి నరకానికి గురయితే ఇక, సామాన్యుల గతేం కాను. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను లిక్కర్ వ్యవహారంలో ఈడీ అధికారులు అరెస్టు వెనక.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తలపెట్టిన రాజకీయ యాగం ఉందని ఆనాడు నమ్మని వారికి ఇప్పుడు నిజమని తోస్తున్నది. ఈ ప్రశ్నకు అప్పుడే సమాధానం లభించినా ఎవ్వరూ నమ్మలేదు. లిక్కర్ పాలసీ కేసు నిజమే కాబోలని అంతా అనుకున్నారు. ఎందుకంటే కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కాషాయ ఏలుబడి లోకి రావాలన్న మోదీ సంకల్పంలో భాగంగానే కేసులని అర్థం అవుతోంది. యూపీఏ హయాంలో అన్నా హజారేతో కలసి అవినీతి వ్యతిరేక ఉద్యమం నడిపిన కేజీవ్రాల్... ఇప్పుడు అవే అవినీతి ఆరోపణలపై అరెస్టవడం మోదీ మహిమ కాక మరోటి కాదని ఇప్పుడు తేలిపోయింది. అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరక ముందు ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారిగా పనిచేసిన కేజీవ్రాల్‌పై సర్వీస్‌లో ఉన్నప్పుడు అవినీతి ఆరోపణలు లేవు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత కూడా ఆయనపై అవినీతి ఆరోపణలు లేవు. ఆమ్ ఆద్మీ పార్టీని ఇతర రాష్ట్రాలకు విస్తరించాలనుకున్న తర్వాతే ఆయనకు కష్టాలు మొదలయ్యాయి. తనకు పోటీగా వస్తున్నాడని మోడీ భావించినందు వల్లనే పక్కాగా ఈ కేసు పథక రచన సాగిందని, తాజాగా ఢిల్లీ రౌస్ అవెన్యూ ఇచ్చిన తీర్పుతో స్పష్టం అయ్యింది. ఈలోగా కేజ్రీవాల్‌కు జరగాల్సిన డ్యామేజీ జరిగి పోయింది. మద్యం కేసులో స్వీకరించిన ముడుపుల మొత్తాన్ని పంజాబ్, గోవా ఎన్నికల్లో ఖర్చు చేశారని ఈడీ ఆరోపించడంతో పాటు, పెట్టిన కేసులతో ఆయన పరువు గంగలో కలిసింది.ఎంతగా అంటే ఆప్ పార్టీ అతః పాతాళానికి తొక్కివేయబడింది. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కుమార్తె కవితను కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు లిక్కర్ కేసులో అరెస్టు చేసి ఢిల్లీ జైల్లో పడేశారు. ఆరు నెలలు ఆమె జైలులో మగ్గాల్లి వచ్చింది. కవిత అరెస్టు న్యాయమా? అన్యాయమా? అన్న చర్చ జరిగింది. ఈ దుస్థితికి ఆమె స్వయంకృతాపరాధమే కారణం అన్న ప్రచారం జరిగింది. పదేళ్లపాటు తండ్రి కేసీఆర్ ఏకఛత్రాధిపత్యంగా పాలించిన తెలంగాణ రాష్ట్రంలో సంపాదించుకున్నది చాలక లిక్కర్ కేసులో తలదూర్చారని అంతా న ఇందించారు. సంపాదించింది చాలదు అన్నట్టుగా ఆమె ఏకంగా దేశ రాజధాని ఢిల్లీలో లిక్కర్ వ్యాపారంలోకి కూడా చొరబడ్డారని దుమ్మెత్తి పోశారు. ఈడీ అధికారులు ఉద్దేశపూర్వకంగానే కవితకు న్యాయస్థానాలలో ఉపశమనం లభించకుండా అరెస్టు చేశారని కేటీఆర్ ఆరోపించారు. జార్ఖండ్ రాష్ట్రం కోసం పోరాడిన దివంగత శిబూ సోరెన్ జైలుకు కూడా వెళ్లారు. ముఖ్యమంత్రిగా ఉన్న ఆయన కుమారుడు హేమంత్ సోరెన్‌ను కూడా జైల్లో పెట్టారు.

ఇదంతా కూడా మోడీ రాజకీయ చతురతలో భాగమా అన్న అనుమానాలు ఉన్నాయి. జైలుకు వెళ్లిన వారు ఔననే అంటున్నారు. రాజకీయంగా బిజెపిని విస్తరించే క్రమంలో తమకు అడ్డుగా ఉన్న పార్టీలను అడుసు లోకి తొక్కే ప్రయత్నంలో భాగంగానే కేసులతో జైల్లో కుక్కారన్నది ప్రధాన ఆరోపణ. ఈ ఆరోపణలు ఎలా ఉన్నా కోర్టు తీర్పుతో ఇప్పుడది నిజమని స్పష్టం అవుతోంది. అదను చూసి దెబ్బ కొట్టాలని అంటారు. కేజ్రీవాల్, కవితలను అరెస్టు చేయడం, కేసు వీగి పోవడం వంటి పరిణామాలు ఇప్పుడు బీజేపీకి కీడు చేసే అవకాశం ఎక్కువగా ఉంది. వీరంతా మరోమారు మోడీ లక్ష్యంగా గళం విప్పే అవకాశం ఉంది. ప్రధాని మోదీని ఎదిరించడం అసాధ్యమని గుర్తించిన నాయకులు తమ సొంత రాష్ట్రాలకే పరిమితమై సామంత రాజులుగా మారిపోయి అధికారంలో కొనసాగగలుగుతున్నారు. అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీకే పరిమితమై ఉన్నట్టయితే గోవా, పంజాబ్ ఎన్నికల్లో తలదూర్చేవారు కాదు. ఢిల్లీని ఏలుకోమని ప్రజలు ఆశీర్వదిస్తే దేశాన్ని ఏలుతానని బయలుదేరి ఇప్పుడు జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి కొనితెచ్చుకున్నారు. ఆమ్ ఆద్మీ పోటీ చేయడం వల్ల అనేక రాష్ట్రాలలో ప్రతిపక్ష ఓట్లు చీలి బీజేపీ లాభపడింది. ప్రతిపక్షాల అనైక్యత, రాజకీయ దురాశ వల్ల రాజకీయంగా పెనుభూతంగా మారిన ప్రధాని మోదీని ఇప్పుడు అందరూ ఏకమైనా కదిలించలేని పరిస్థితి. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిన్నటి వరకు ఎగిరెగిరి పడ్డారు. ప్రధానమంత్రి అయిపోదామని కలలుగన్నారు. స్వరాష్ట్రంలో ఎదురు ఉండకూడదని వామపక్ష కూటమిని దెబ్బతీశారు. అధికారంలో కొనసాగాలంటే నరేంద్ర మోదీ రాజకీయ చదరంగంలో ఆరితేరాలి.

# కన్నీరు పెట్టుకున్న కేజ్రీవాల్

**మోడీ, అమిత్ షాల కుట్రకు బలయ్యా**
**నేను నిర్దోషినని కోర్టు నిరూపించంది**
**నన్ను దొంగగా చిత్రీకరించి ప్రచారం చేశారు**
**కోర్టు తీర్పుతో ఉద్వేగానికి లోనైన కేజ్రీవాల్**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 27, (రిపబ్లిక్ న్యూస్):**
ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న తనను ఆరు నెలలపాటు జైల్లో పెట్టారు. ఇదంతా మోడీ అమిత్ షాల కుట్ర అని, కోర్టు తీర్పు అనంతరం కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. కన్నీరు పెట్టుకున్నారు. రాజకీయంగా తనను దెబ్బతీయడంతో పాటు 'ఆప్‌కు చెందిన ఐదుగురు నేతలను జైల్లో పెట్టారు. నా జీవితంలో ఎన్నడూ తప్పు చేయలేదు. కేవలం విపక్షాలపైనే ప్రధాని మోదీ దృష్టి పెట్టారు. ప్రజా సమస్యలను మోదీ పట్టించుకోరు. నాపై ఎన్నో తప్పుడు కేసులు పెట్టారు. ఆమ్‌ఆద్మీ పార్టీని నాశనం చేసేందుకు ప్రయత్నించారు. నేను అసలుసిసలైన నిజాయితీపరుడిని. నేను కేవలం ప్రజల కోసమే పనిచేశాను. నిజం ఎప్పటికైనా గెలుస్తుంది' అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని




వ్యాఖ్యలు చేసింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. భారీ ఛార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్షులు లేదా స్టేట్‌మెంట్ల మద్దతు లేదని స్పష్టం చేసింది. సిసోడియాపై ప్రాథమికంగా కేసు కూడా నిలబడలేదని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా లను కోర్టు డిశ్చార్జ్ చేసింది. కేజ్రీవాల్‌ను సరైన ఆధారాలు లేకుండా ఇరికించారని జడ్జి వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితకు క్లీన్ చిట్ ఇచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు కవితపై సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది. ఈ మేరకు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. కవితతో పాటు ఈ కేసులో ఉన్న 23 మంది నిందితులు తప్పు చేశారన్న సాక్ష్యాదారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యానించింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది.కేసులో నిర్దోషిగా విడుదలైన తర్వాత అరవింద్ కేజ్రీవాల్ భావోద్వేగానికి గురయ్యారు. మీడియా ముందు కన్నీరు పెట్టుకున్నారు. తీర్పు తర్వాత, తనపై ఉన్న కేసు పూర్తిగా కల్పితమని మరోసారి పునరుద్ఘాటించారు. ఆమ్ ఆద్మీ పార్టీని నాశనం చేయడానికి స్వతంత్ర భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా కలిసి కుట్ర పన్నారని ఆరోపించారు. ఆమ్ ఆద్మీ పార్టీలోని ఐదుగురు ప్రముఖ నాయకులను జైలులో పెట్టారని గుర్తు చేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అరెస్టు చేసి జైలుకు పంపారని, ఇది భారత చరిత్రలో ఇంతకు ముందెన్నడూ జరగలేదని అన్నారు. తాను ఆరు నెలలు జైలులో ఉన్నానని, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా దాదాపు రెండు సంవత్సరాలు జైలులో గడిపారని తెలిపారు. ఈ లిక్కర్ వ్యవహారం కల్పితమని, తన ప్రతిష్టను దిగజార్చడమే లక్ష్యంగా దుష్ప్రచారం చేస్తున్నారని కేజ్రీవాల్ అన్నారు. టీవీ ఛానెళ్లలో తనను పదే పదే అవినీతిపరుడిగా చిత్రీకరించారని కన్నీరుమున్నీరుగా విలపించారు.

# ఢిల్లీ మద్యం కేసులో అభియోగాలే తప్ప ఆధారాలేవీ

**కేసును కొట్టివేస్తూ సిబిఐపై కోర్టు తీవ్ర వ్యాఖ్యలు**
**ఆధారాలు లేకుండా కేసు నడిపారని మండిపాటు**
**కేజ్రీవాల, సిసోడియా, కవితలపై కేసు కొట్టివేత**
**మైకోర్టులో సవాల్ చేస్తామని సిబిఐ వెల్లడి**

**న్యూఢిలీఫిబ్రవరి 27 (గుడివాడ మెయిల్):**
ఢిల్లీ మద్యం లిక్కర్ పాలసీ కేసును ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కొట్టి వేసింది. ఈ కేసులో దోషులుగా ఉన్న దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ , మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత కు భారీ ఊరట లభించింది. మద్యం పాలసీ కేసుపై తాజాగా విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు నిందితులందరి పైన నమోదు చేసిన కేసులు కొట్టివేసింది. వారందరి పేర్లను డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించింది. సరైన ఆధారాలు లేకుండానే వీరి పేర్లు కేసులో
చేర్చారని సీబీఐపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ కేసులో పూర్తిగా లోపభూయిష్టమైన దర్యాప్తు జరిగిందని కోర్టు సీబీఐపై మండిపడింది. ఈ విషయంలో సీబీఐ అధికారుల పైనే దర్యాప్తు జరగాలని కోర్టు పేర్కొంది. కవిత ఆడిటర్ బుచ్చిబాబు సహా అభియోగాలు మోపిన 23 మందికి ఈ కేసు నుంచి విముక్తి కల్పిస్తున్నట్లు తెలిపింది. వారిపై ఉన్న అభియోగాలను నిరూపించడంలో సీబీఐ




విఫలమైందని వ్యాఖ్యానించింది. ఎటువంటి ఆధారాలు లేకుండా కేవలం ఊహాగానాల ఆధారంగా ఈ కేసులో కుట్ర జరిగిందని సీబీఐ అధికారులు ఆరోపించారని న్యాయస్థానం పేర్కొంది. కానీ దానిని నిరూపించడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎక్సైజ్ పాలసీపై ముగ్గురు న్యాయ నిపుణుల అభిప్రాయాలు తమ కేసుకు మద్దతు ఇస్తున్నాయని గతంలో సీబీఐ చేసిన ప్రకటనపై స్పష్టత ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. ఈ కోర్టు తీర్పును సవాలుచేస్తూ సీబీఐ అధికారులు దిల్లీ హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది.
దిల్లీ ప్రభుత్వం 2021 నవంబర్ 17న మద్యం పాలసీని తీసుకొచ్చింది. 2022 సెప్టెంబరు చివరికి దానిని వెనక్కి తీసుకుంది. ఈ మధ్యలో మద్యం విధానంలో పలు అవకతవకలు జరిగాయని.. ఆప్ నేతలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. ఎక్సైజ్ పాలసీని సవరించేటప్పుడు వీరు అక్రమాలకు పాల్పడ్డారని సీబీఐ, ఈడీలు ఆరోపించాయి. లైసెన్స్‌దారులకు అవసరమైన సాయం చేసి, ప్రతిఫలంగా కొంత మొత్తాన్ని పొందినట్లు దర్యాప్తు సంస్థలు చెప్పాయి. ఈ కుంభకోణంలో భాగంగా దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, ఇతర ఆప్ నేతలు, మాజీ తెలంగాణ ఎంపీ కవితలను అధికారులు అరెస్టు చేశారు. అనంతరం వారు బెయిల్‌పై విడుదలయ్యారు.ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. సీబీఐ కోర్టు ఈ కేసునుంచి కేజ్రీవాల్‌ను డిశ్చార్జ్ చేసింది. శుక్రవారం ఢిల్లీ మద్యం పాలసీ కేసుపై ది రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది. సీబీఐ వేసిన చార్జ్‌షీట్‌లో మెరిట్ లేదని కోర్టు పేర్కొంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి సిసోడియాకు కూడా క్లీన్‌చిట్ ఇచ్చింది. కవితతో పాటు 23 మంది నిందితులు తప్పు చేసినట్టు సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. అందరికీ క్లీన్ చిట్ ఇచ్చింది. అయితే, రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును సీబీఐ సవాల్ చేయనుంది.

## అహోబిలంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామి**

**నంద్యాలఫిబ్రవరి 27, (రిపబ్లిక్ న్యూస్):**
ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రం దిగువ ఆహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ప్రహ్లాద వరద స్వామి మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మోహిని అలంకృతుడైన స్వామి పల్లకిలో కొలువుదీరి ఆలయ తిరు వీధుల్లో ఊరేగుతూ అహోబిలం



మఠానికి చేరుకున్నారు. పీఠాధిపతి రంగనాథ యతేంద్ర మహాదేశికన్ తొలి పూజ చేశారు. అనంతరం చత్రవట నరసింహస్వామి ఆలయానికి చేరుకోగా అర్చకులు వేదమంత్రాలతో పూజ చేశారు. భక్తుల కోరిక మేరకు ఇళ్ల చెంతకు స్వామి చేరుకోగా ప్రత్యేక పూజలు చేసి, స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఎగువ అహోబిలంలో జ్వాలా నరసింహస్వామి వేణుగోపాలస్వామి అలంకరణలో శ్రీదేవి, భూదేవి సమేతంగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఏవో రామానుజన్, ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

**బకాయల కోసం రూ.745 కోట్లు విడుదల**

హైదరాబాద్,**ఫిబ్రవరి 27, (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పెండింగ్ బకాయిలు రూ.745 కోట్లు విడుదల చేసింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. విడతల వారీగా బకాయిలు విడుదల చేస్తామని గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు తాజాగా బకాయిలు విడుదలయ్యాయి. మరోవైపు గ్రామ పంచాయతీలకు సైతం రూ.389 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల ఆర్థిక బకాయిల విషయంలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం నాడు ఆయన ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు రూ.745 కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేశారు. గతంలో ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపిన తర్వాత పెండింగ్ బిల్లులను విడతల వారీగా క్లియర్ చేస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకుంది. ప్రభుత్వం విడుదల చేసిన రూ.745 కోట్లతో ఉద్యోగులకు పెద్ద ఊరట లభించినట్లయింది. కేవలం ఉద్యోగులకే కాకుండా, గ్రామాల్లో అభివృద్ధి పనులు, పెండింగ్ బిల్లుల కోసం ప్రభుత్వం అదనంగా రూ389 కోట్లను ఆర్థిక శాఖ విడుదల చేసింది. ఈ నిధుల విడుదల ద్వారా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు వేగవంతం కావడంతో పాటు, ఎంతోమంది ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని అంటున్నారు.

## పోలవరం ఎడమ కాలువకు గతంలో పైసా వెచ్చించలేదు

**కూటమి అధికారంలోకి వచ్చాక రూ.1,200 కోట్లు ఖర్చు**

**మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి**

అమరావతి,**ఫిబ్రవరి 27, (రిపబ్లిక్ న్యూస్)::** ఏపీ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. వైసీపీ పాలనలో పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.1,200 కోట్లు ఖర్చు చేసినట్టు వెల్లడించారు. ఈ ఏడాదిలోనే ఎడమ కాలువ పనులను పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్‌పై అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రశ్నకు మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ఇచ్చారు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాజెక్ట్ పనులు ప్రారంభించినట్టు తెలిపారు. 8 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల మందికి తాగునీరు, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు నీరు సరఫరా చేయడమే లక్ష్యమని వివరించారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా నీరు అందించాలనే ఆలోచనతో ప్రాజెక్ట్ ముందుకు సాగుతోందని మంత్రి చెప్పారు.
ప్రస్తుత బ్జడెట్‌లో పేజ్-1, పేజ్-2 పనుల కోసం రూ.600 కోట్లు కేటాయించామని తెలిపారు. ఉత్తరాంధ్రలోని మిగతా ప్రాజెక్టులకు కూడా నిధులు కేటాయించామని తెలిపారు. రమణయ్యపేట ఛానల్ ఆక్రమణలపై ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు అడిగిన ప్రశ్నకు కూడా మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ఇచ్చారు. రమణయ్యపేట కాలువ ఆక్రమణలు కాకినాడ రూరల్ మండలం గుండా వెళ్తున్నట్టు తెలిపారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు ఉమ్మడి సర్వే నిర్వహిస్తున్నాయని, ఇప్పటి వరకు 84 ఆక్రమణలు జరిగాయని గుర్తించినట్లు చెప్పారు. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు సమన్వయం చేసుకుని ఆక్రమణలను గుర్తించి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కొన్ని చోట్ల ఇరిగేషన్ భూమిని ఇళ్ల స్థలాలుగా మార్చాలని కోరుతున్నారన్నారు.

# ఉచిత రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటును వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**





**నంద్యాల, బ్యూరో ఫిబ్రవరి 27 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం (కెపెక్స్ విధానం) కింద ఎస్సీ, ఎస్టీ వినియోగదారులందరికీ ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లు ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని ఎన్జీవో కాలనీ, పొన్నాపురం ఎస్సీ కాలనీలో ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచితంగా ఏర్పాటు చేస్తున్న 2 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ యూనిట్ల స్థాపన ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ నివసిస్తున్న లబ్ధిదారురాలు సమాదానమ్మ గారి నివాస గృహంపై యాక్సెస్ సోలార్ వెండర్ ద్వారా ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్‌ను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ప్లాంట్ పనితీరు, ఉత్పత్తి సామర్థ్యం తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసేందుకు ఏపీఎస్‌పీడీసీఎల్ సంస్థ యాక్సెస్ సోలార్ వెండర్ (నంద్యాల), రోటోమాగ్ ఎనర్‌టెక్ లిమిటెడ్ (డోన్, ఆత్మకూరు) సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. కేటాయించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని సంబంధిత వెండర్ ప్రతినిధులకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పేద మరియు బలహీన వర్గాల ప్రజలకు విద్యుత్ వ్యయభారం గణనీయంగా తగ్గడంతో పాటు, పునరుత్పాదక ఇంధన వినియోగం పెరిగి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు కలుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ సంక్షేమ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో ఏపీఎస్‌పీడీసీఎల్ పర్యవేక్షక ఇంజనీర్ సుధాకర్, ఈఈ (ఆపరేషన్) నంద్యాల, ఈఈ ఎంఆర్‌టిం నంద్యాల, డీఈఈ డిస్ట్రిబ్యూషన్ నంద్యాల, డీఈఈ టీఆర్‌ఈ నంద్యాల, డీఈఈ కన్స్ట్రక్షన్ నంద్యాల, ఏఈ డి2 సిబ్బంది పాల్గొన్నారు.

# సహకార శాఖ పథకాల అమలు వేగవంతం చేయాలి

## జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్



**నంద్యాల, బ్యూరోఫిబ్రవరి 27 (రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాలోని 56 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (గ్రూజా)లో కంప్యూటరైజేషన్ ప్రక్రియను పూర్తిస్థాయిలో అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సహకార అభివృద్ధి కమిటి సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా సహకార అధికారి యన్. రామాంజనేయులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సహకార శాఖ ద్వారా అమలు అవుతున్న వివిధ పథకాల పురోగతి, లక్ష్యాల సాధనపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని 56 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పిఎసిఎస్)లో కంప్యూటరైజేషన్ ప్రక్రియను పూర్తిస్థాయిలో అమలు కావాలన్నారు. జిల్లాకు మొత్తం 128 ఎంపీ ఎఫ్ సిగోదాములు మంజూరు కాగా, అందులో 125 గోదాముల నిర్మాణం పూర్తయిందని వెల్లడించారు. 82 గోదాములకు నాణ్యత తనిఖీలు పూర్తయ్యాయని, 62 గోదాములను సంబంధిత సంఘాలకు అప్పగించామని, మిగిలిన 22 గోదాములు కూడా సభ్యులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన గోదాములను సభ్యులు తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అలాగే ఎరువుల పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని, పి ఎ సి ఎస్ల ద్వారా సరైన నిల్వ మరియు పంపిణీ నిర్వహణ చేపట్టాలని సూచించారు. పిఏ సి ఎస్లో డ్రోన్లు కొనుగోలు చేసి రైతు సభ్యులకు అందుబాటులో ఉంచే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వంత భవనం లేని సహకార సంఘాలకు రూ. 24 లక్షల అంచనాతో భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని కోరారు. అదేవిధంగా, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వరల్డ్ లార్జెస్ట్ గ్రీన్ స్టోరేజ్ ప్లాన్ కింద కొత్త గోదాముల నిర్మాణానికి తక్షణ ప్రతిపాదనలు పంపాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతులకు నేరుగా లబ్ధి చేకూరేలా ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.

# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**

**బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించాలి**




**నంద్యాల, బ్యూరోఫిబ్రవరి 27 (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు సమగ్ర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఎన్‌కోర్డ్ జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ కలిసి మత్తు పదార్థాల నియంత్రణపై సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాల వినియోగంపై ఏవైనా ఫిర్యాదులు వచ్చాయా అనే అంశాన్ని సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిస కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ఎక్సైజ్, పోలీస్, విద్యాశాఖల సమన్వయంతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. యువతను రక్షించేందుకు తల్లిదండ్రులు, విద్యాసంస్థల యాజమాన్య కమిటీలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. నాటు సారా తయారీ జరుగుతున్న చెంచు తాండాలు మరియు మారుమూల గ్రామాల్లో ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించి, ఆ కుటుంబాలను నాటు సారా తయారీ నుండి పూర్తిగా విముక్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా నందికొట్కూరు మండలంలోని షికారు కాలనీ వాసులకు ఉపాధి అవకాశాలు కల్పించి అక్రమ మద్యం తయారీని పూర్తిగా నివారించాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల సమీపంలో ఉన్న మద్యం దుకాణాలను ఇతర ప్రాంతాలకు తరలించే అంశాన్ని పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి అక్రమంగా దిగుమతి అవుతున్న గంజాయి, గుట్కా తదితర మత్తు పదార్థాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక డ్రైవ్‌లు చేపడుతోందన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మత్తు పదార్థాల విక్రయాలపై దాడులు కొనసాగిస్తున్నామని తెలిపారు. మత్తు పదార్థాలు లభ్యమవుతున్న ప్రదేశాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని, విద్యాసంస్థల్లో విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని కళాశాల యాజమాన్యాలకు సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ యుగంధర్ బాబు, ఎక్సైజ్, పోలీస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డీఈవో, ఐసిడిఎస్, బీసీ, ఎస్సీ వెల్ఫేర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటర్ల నమోదు మరియు ఓటర్ల మ్యాపింగ్ కోసం స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహణ

## -జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



**నంద్యాల, బ్యూరో ఫిబ్రవరి 27 (రిపబ్లిక్ న్యూస్):**
భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు 2002 SIR ఓటర్లను 2025 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం సూచనల మేరకు, ఓటర్ల సంతానం వివరాలతో సహా మ్యాపింగ్ ప్రక్రియను సమయానుకూలంగా పూర్తి చేయాలని, బి ఎల్ ఓయాప్‌లో అందుబాటులో ఉన్న నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ నేపథ్యంలో మ్యాపింగ్ పురోగతిని వేగవంతం చేయడానికి ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని ఎన్నికల సంఘం ఆదేశించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, ఎలక్షన్ డీటీలు, బీఎల్‌ఓ సూపర్వైజర్లు మరియు బీఎల్‌ఓలు ఓటర్ల మ్యాపింగ్ పురోగతిని సమీక్షించి, 2026 మార్చి 15 నాటికి గరిష్ట శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించామన్నారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో క్రింది తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.
28 ఫిబ్రవరి 2026 (శనివారం)1 మార్చి 2026 (ఆదివారం)7 మార్చి 2026 (శనివారం)
8 మార్చి 2026 (ఆదివారం)లిప్రత్యేక శిబిరాల సమయంలో ఓటర్లు తమ వివరాలను సరిచేసుకోవడం, సంతానం వివరాలను నమోదు చేయడం, పేరు చేర్పు/తొలగింపు/సవరణలకు సంబంధించిన అభ్యర్థనలు సమర్పించుకోవడం వంటి సేవలను పొందవచ్చని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఓటరు జాబితా శుద్ధి మరియు మ్యాపింగ్ ప్రక్రియలో సహకరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు.

# మార్చి 31 లోపు దరఖాస్తు చేసుకోవాలి

**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 27,( రిపబ్లిక్ న్యూస్):-** స్థానిక మోడల్ స్కూల్లో 2026, 27 విద్యా సంవత్సరంలో 6వ తరగతి ప్రవేశాలకు ఇటీవల నోటిఫికేషన్ విడుదలయినట్లు ప్రిన్సిపల్ సయ్యద్ అబ్దుర్ రాఫీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. 2025, 26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు మోడల్ స్కూల్లో చేరేందుకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటికే దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమయినట్లు ఆయన తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు మార్చి 31 వ తారీకు లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వీటి కోసం ప్రవేశ రుసుము ఓసి, బిసి విద్యార్థులు రూ 200, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ 125 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు 12,04, 2026న స్థానిక మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

# శ్రీ గురురాజ విద్యాసంస్థల వార్షికోత్సవానికి మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి ఆహ్వానం




**నంద్యాల, ఫిబ్రవరి 27 (రిపబ్లిక్ న్యూస్):**
పట్టణంలోని శ్రీ గురురాజ విద్యాసంస్థల 24వ వార్షికోత్సవం మరియు గోస్పాడు మండలం బాబానగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీ గురురాజ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ గురురాజా విద్యాసంస్థల డైరెక్టర్ శావల్ రెడ్డి శుక్రవారం రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని నంద్యాలలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా గురురాజా విద్యాసంస్థల డైరెక్టర్ శావల్ రెడ్డి మాట్లాడుతూ ఆదివారం (మార్చి 1, 2026) ఉదయం 09:30 గంటలకు గోస్పాడు మండలం, బాబానగర్ వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ గురురాజ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో ఈ వేడుకలు జరగనున్నాయిని . 24 ఏళ్ల విద్యా ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా 'ప్రవాహ' పేరుతో ఈ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు

# ఎస్సీ, ఎస్టీ బాధితులకు అన్ని విధాల న్యాయం చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉంది

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల, బ్యూరో ఫిబ్రవరి 27 (రిపబ్లిక్ న్యూస్):**
ఎస్సీ, ఎస్టీ బాధిత కేసులలో సంబంధీకులకు తక్షణ న్యాయం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, అదనపు ఎస్పీ యుగంధర్ బాబు, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీహరి, డీఆర్ఓ రాము నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, నంద్యాల మరియు డోన్ ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, డివియంసి కమిటీ సభ్యులు బాల నాగన్న, నాగరాజు, కాశన్న, రవికాంత్ బాబు, రమేష్ నాయక్, వెంకటేష్ నాయక్, మురళి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ కేసుల విషయంలో అధికార యంత్రాంగం బాధితుల పట్ల సున్నితంగా వ్యవహరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణ స్పందనతో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కమిటీ సభ్యులు చేసిన సూచనలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కేసుల పురోగతిపై వివరాలు తెలియజేస్తూ, ఏప్రిల్ 2022 నుంచి డిసెంబర్ 2025 వరకు మొత్తం 365 మంది నిందితులపై ఎఫ్ఐఆర్లు నమోదయ్యాయని తెలిపారు. ఈ కాలంలో 639 మంది బాధితులకు రూ. 8.74 కోట్ల పరిహారం అందించినట్లు చెప్పారు. అలాగే సెప్టెంబర్ 2025 నుంచి ఫిబ్రవరి 2026 వరకు నమోదైన 22 కేసుల్లో 43 మంది బాధితులకు రూ. 46.62 లక్షలు ఆర్థిక సాయంగా పంపిణీ చేసినట్లు వివరించారు. సఫాయి కర్మచారుల సమస్యలపై స్పందిస్తూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి వేతనాలు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మహానంది దేవస్థానంలో ఔట్‌సోర్సింగ్ స్కావెంజర్లకు వేతనాల చెల్లింపులో ఉన్న సమస్యలు ప్రతి సమావేశంలోను పునరావృతమవుతోందని పేర్కొంటూ, కార్మికులకు రక్షణ పరికరాల పంపిణీ, విధి సమయాల అమలు వంటి అంశాలపై అధికారులు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్మికులకు తాగునీటి సౌకర్యం సహా ఇతర ప్రాథమిక వసతులు అందుబాటులో ఉన్నాయని యాజమాన్యం వెల్లడించిందని, అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే సఫాయి కర్మచారులకు బ్లౌజులు, మాస్కులు, సబ్బులు, ఆయిల్, చెప్పులు వంటి రక్షణ సామగ్రిని తప్పనిసరిగా అందించాలంటూ సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ మాట్లాడుతూ, ఎఫ్ఐఆర్ నమోదు విషయంలో బాధితులు ముందుకు రావడానికి అవగాహన పెంపు అవసరమని పేర్కొన్నారు. పోలీసులకు తెలిసిన ప్రతి కేసును క్షేత్రస్థాయిలో విచారించి బాధితులకు న్యాయం జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# 4న బిసివై అధినేత బోడె రామచంద్ర యాదవ్ నంద్యాల జిల్లా పర్యటన




**నంద్యాల ఫిబ్రవరి 27 (రిపబ్లిక్ న్యూస్) :**
భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ మార్చి 4వ తేది నంద్యాల జిల్లా పర్యటనకు వస్తున్నారని, ఆ పర్యటనను అన్ని వర్గాల ప్రజలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారు నాగేశ్వర రావు యాదవ్, జాతీయ బి.సి. సంక్షేమ సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమ్మరి ప్రసాద్ లు తెలిపారు. నంద్యాలలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బోడె రామచంద్ర యాదవ్ 3తేది రాత్రి నంద్యాలకు చేరుకుంటారని , 4తేది ఉదయం అహోబిలం లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం సందర్శిస్తారని అన్నారు. బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఈ నెల 22 తేది విజయవాడలో నిర్వహించిన బి. సి. సింహగర్జన సదస్సు విజయవంతం అయిందని, బిసిల అభివృద్ధి కొరకు 5 ప్రధాన డిమాండ్లను ప్రకటించి, వాటిని ప్రభుత్వం మార్చి 30తేది లోగా నెరవేర్చాలని అల్టిమేటం ఇచ్చారన్నారు. బిసిలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బిసి అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలని, అమరావతిలో బి సిల అభివృద్ధి కొరకు వెయ్యి ఎకరాలు కేటాయించాలని, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బిసిలకు 44 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, బిసిలు అభివృద్ధి చెందాలంటే, వారి జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని, కావున తప్పనిసరిగా జనగణనలో కులగణన చేపట్టాలని, బిసి హాస్టళ్ళలో విద్యార్థులకు ప్రభుత్వం అమలు చేస్తున్న మెస్ చార్జీలు ఏ మాత్రం చాలడం లేదని, వాటిని పెంచాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్స్ మార్చి 30తేది లోగా నెరవేర్చకపోతే, జ్యోతి రావు పూలే జయంతి రోజు ఏప్రిల్ 11వ తేదిన ఆమరణ నిరాహారదీక్షను రాష్ట్ర వ్యాప్తంగా చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బి. సి. సంక్షేమ సంఘము రాష్ట్ర కార్యదర్శి ఎస్. రఘు రాముడు యాదవ్, గంగవరం యాదవ సంఘ నాయకులు సాంబశివుడు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com